నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం జనవరి 13, 2025

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1979-80 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల వేదికగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గతంలో పాఠశాలలో జరిగిన సన్నివేశాలను గుర్తు చేసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. 46ఏండ్ల ఆత్మీయ బంధం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యాభ్యాసాన్ని బోధించిన గురువుల సహకారంతోనే ఉన్నత స్థానంలో ఉన్నామని ఉపాధ్యాయులను కొనియాడారు. పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను క్రమశిక్షణగా విని ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న వారిని చూసి గర్వపడుతున్నామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు మెమెంటో అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని దేశాయిపేట నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో 2003-2004 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 24ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో దిష్టికుంభం

నవతెలంగాణ-వర్ధన్నపేట



మండలంలోని కట్రియాల గ్రామంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో సంక్రాంతి సందర్భంగా మల్లికార్జునస్వామి ఆలయంలో జరిగే జాతరకు ఆలయ కమిటీ, గ్రామస్తులు పలువురు ప్రజా ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం రోజున మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వాహకులు దిష్టికుంభం నిర్వహించారు. స్వామి వారికి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కట్ట వెంకటయ్య, గుజ్జ పెద్ద సంపత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎండీ అక్బర్, వేమునూరి శంకర్, మురళీధర్, సదాబ్రహ్మం, జడ సతీష్, బండారి సతీష్, అర్చకులు ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు చల్లా పరామర్శ

నవతెలంగాణ-సంగెం



కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం నియోజక వర్గంలోని చింతలపల్లి, మొండ్రాయి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బానోతు స్వామి, కడ్దూరి భద్రయ్య, చాతాళ్ల జనార్ధన్, పరికి వెంకటయ్య కుటుంబాలను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సారంగపాణి, ప్రతాప్, కొనకటి మొగిలి, రవి, బొమ్మ యుగేందర్, దాసరి కుమారస్వామి, చింతల నరసయ్య, మన్సూర్ అలీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ



కూతురికి చికిత్స కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి నెక్కొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాలు ప్రకారం... నెక్కొండకు చెందిన పోరండ్ల రాజు (37) తన కూతురు అనారోగ్య కారణాల వల్ల చికిత్స కోసం అప్పులు చేశాడు. అవి తీర్చలేక మనస్థాపానికి గురై శనివారం విషగుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినాడు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

నూతన డైరెక్టర్లకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



ఐనవోలు దేవస్థానం డైరెక్టర్‌లు మండల కేంద్రానికి చెందిన దారం పూర్ణచందర్, దౌలత్ నగర్ గ్రామానికి చెందిన బందేల వెంకన్నలు డైరెక్టర్‌లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం వారిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు అయినవోలు దేవస్థానం డైరెక్టర్(మాజీ) కత్తుల ఐలయ్య, కత్తుల వెంకన్న, చీమల సురేందర్, బందెల యాకయ్య, కత్తుల అప్పయ్య, టూక్య తండా నుండి రాజేందర్, ధూప్ల, దొనికి కొమురయ్య, దొనికెన శ్రీనివాస్, గట్టిగొర్ల సాయిలు, పిల్లల లక్ష్మీకాంతం, రమేష్, బర్ల స్వామి, ఎండీ గఫర్, ఆడెపు గోపాల్, అబ్రపూరి ఏకాంబరం, మురారి నాగరాజు, దొనికేన రమేష్, కత్తుల శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కురమ కుల సంఘం భవన నిర్మాణానికి

రూ.20లక్షలు మంజూరు : దొంతి

నవతెలంగాణ-నర్సంపేట



కురుమ కుల సంఘ భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో కురుమ కుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలు ఐక్యతకు వేదికగా కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి, బీరప్ప కురుమ సంఘం డివిజన్ అధ్యక్షులు బుడగొండ బిక్షపతి, కార్యదర్శి కంకల రాజు కుమార్, కోశాధికారి అల్లి రవి, డివిజన్ బాధ్యులు కోరె సుధాకర్, కంచు రాజు, కంచు రవి, కొమ్మ కిరణ్, అమ్మ కిరణ్, చీర వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి తోటి మిత్రుల ఆర్థికసాయం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దొమ్మటి అజయ్ కుమారుడు అనారోగ్యం కారణంగా మరణించగా వారి కుటుంబానికి తోటి పదో తరగతి 2007 బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు కలిసి స్నేహితుడికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం కత్తి రమేష్, బాసాని మనోజ్, ఇస్లావత్ తండ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో 'ఓరుగల్లు వాకర్స్'

అసోసియేషన్ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్‌రావు

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా



సమాజ సేవలో ఓరుగల్లు వాకర్స్ ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలుస్తున్నట్టు ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పేరుకారి శ్రీధర్‌రావు అన్నారు. ఆదివారం హన్మకొండ ఏకశిలా పార్క్‌లో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 303 ఆధ్వర్యంలో శ్రీధర్‌రావు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన సామాజిక సేవలను గుర్తించి నగదు బహుమతి తీసుకోవడం ఆనందంగా ఉందని, ఇక ముందు కూడా ఇదే ఉత్సాహంతో ఓరుగల్లు వాకర్ అసోసియేషన్ కమిటీ సభ్యులందరం సామాజిక సేవలో ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వచ్చిమట్ల ఎల్లాగౌడ్, తడుక కుమారస్వామి, దేశం లక్ష్మీనారాయణ, జంగా గోపాల్‌రెడ్డి, విరాకుల భారతి, అంకం సదానందం, కనుకుంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కెఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కష్టారెడ్డితో కలసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశం జరిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రారంభించనుందన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను ఇచ్చిందని, నియమ నిబంధనల ప్రకారమే కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందన్నారు. అర్హులకు కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీల సమక్షంలో గ్రామ సభలను నిర్వహించాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండలా చూడాలని అన్నారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి క ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు.

అనంతరం రాష్ట్ర పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు , ఇందిరమ్మా కమిటీల సమన్వయంతో అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో పెద్ద ఎత్తున తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టర్లకు మార్గం నిర్దేశం చేశారన్నారు. అత్యంత జాగ్రత్తగా లబ్ధిదారుల ఎంపిక చేసి అత్యంత నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుంచి గ్రామ, వార్డు సభలను



నిర్వహించబోతున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లోని 186 రెవిన్యూ గ్రామాలకు 158 బందాలను నియమిస్తూ నాలుగు పథకాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, 16 నుంచి 20 వరకు ఆయా శాఖల బందాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుంచి 24 వరకు ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను కలెక్టర్లు,అధికారులు లబ్ధిదారులకు అదే విధంగా కృషి చేయాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో సుమారు 3 వేల మంది వివరాలు మిస్సయినాయని ఆయా వివరాలు నమోదు చేయుటకు ఎడిట్ ఆప్షన్ కేటాయించాలని కోరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల నిర్వహించేటప్పుడు ఒక రోజంతా అదే గ్రామ సభలో పాల్గొనాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా గ్రామసభలను నిర్వహించాలని పేర్కొన్నారు. పథకాల మార్గదర్శకాలు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి మాట్లాడారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిశీలకులు వినయ్ కష్టారెడ్డి మాట్లాడారు. కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. కలెక్టర్లు షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఏ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల ఆదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

26నుంచి 4పథకాలు ప్రారంభం

16 నుంచి గ్రామ సభలు

నవతెలంగాణ-సుబేదారి

ఈ నెల 26 నుంచి 4పథకాలు ప్రారంభం అని,16 నుంచి గ్రామ సభలు ఉంటాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు అభివద్ధిని సంక్షేమాన్ని సమ ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదోడి కలను నెరవేర్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి రెండో సంవత్సరంలో అడుగు పెట్టామని, ప్రత్యేక శ్రద్ధతో అనేక అభివద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. జనవరి 26వ తేదీ నాడు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదవాడి ప్రతి ఇంటికి ఇందిరమ్మ ప్రభుత్వ ఫలాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. రైతు భరోసా రైతన్నను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతును రాజు చేయాలని ఉద్దేశంతో 12వేల రూపాయలను రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం అందించనుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా నాలుగు స్కీములే కాకుండా, ప్రతి కార్యక్రమాన్ని, చట్టాన్ని ప్రజల ముందు పెడుతుందన్నారు. ప్రతి గ్రామంలో అధికారులు గ్రామ సభ పెట్టి నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. జనవరి 26నుంచి నాలుగు ప్రభుత్వ



పథకాలు పంపిణీ కాబోతున్నాయని అన్నారు. రైతు భరోసా ఎంపికలో ఎలాంటి పక్షపాతం లేదన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల విషయాన్ని ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం ఒకటి రెండు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. అర్హులకు ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు ఎలాంటి రికమండేషన్ లు ఉండవన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అందే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రెండు విడతలుగా 12 వేల రూపాయలను వ్యవసాయ రైతు కూలీలకు అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అందించడం అనేది నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. వీటి విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో గ్రామసభను ఒకరోజు పాటు నిర్వహించాలన్నారు. మొక్కుబడిగా చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలోని తల్లిదండ్రులకు అప్యాయతను పంచాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

గోకా లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మినీ స్టేడియంలో రంగవల్లి వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట

వృద్ధాప్యంలోని తల్లిదండ్రులకు పిల్లలతో కలిసి అప్యాయతను పంచాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియంలో గోక లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి జనవరి మాసంలో పంటలు రైతు ఇంట ధాన్యం రాసులు, డబ్బులు చేతికొచ్చిన క్రమంలో వచ్చిన సంక్రాంతి పండుగ ఆనందోత్సవాలతో పల్లెలు కన్పించేవన్నారు.



ఆనాటి జ్ఞాపకాలను ప్రతిబింబించేలా గోక వినోద్‌బాబు దంపతులు ఈ వేడుకలు నిర్వహిస్తూ తల్లి ప్రేమ గొప్పతనాన్ని చాటిచెప్పడం అభినందనీయన్నారు. ముగ్గుల పోటీలో గెలిచిన పలువురి మహిళలకు బహుమతులను అందజేశారు. మొదట బహుమతి గెలుచుకున్న గుంటి విజయలక్ష్మీకి రూ.10,116, ద్వితీయ బహుమతిని పొన్నం స్రవంతి, పోచాల రాధిక, రూ.5,116, తృతీయ బహుమతి కింద రూ.3,116 ముగ్గురికి నగదు బహుమతిని మెమోంటోలను, పత్యేక బహుమతులను 20మంది మహిళలకు రూ.వెయ్యి చొప్పున అందజేశారు. 300ల మందిపైగా పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల వేడుకలకు జబర్దస్త్ ఫేమ్ వర్ష ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. గగ్గిరెద్దుల ఆటలు, భోగి మంటలు, హరిదాసుల కీర్తనలతో మినీ స్టేడియం అందమైన రంగవల్లులతో చూపరులను ఆకట్టుకొంది. కార్యక్రమంలో గోక లీలావతి మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు గోక రామస్వామి, మార్కెట్ కమిటీ సభ్యులు పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, వేముల సాంబయ్య, రాయిడి కీర్తిరెడ్డి, ఓర్సు అంజలి, మాజీ చర్పంచ్ చిలువేరు రజనీభారతి, పాకాల మహిళా బ్యాంకు అధ్యక్షులు పెండెం రాజేశ్వరీ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు నల్లా భారతి పాల్గొన్నారు.

పాకాల ఆయకట్టు సాగుకు వందశాతం

నీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే

-స్థానిక ఎన్నికల గెలుపు కోసమే రైతు భరోసా

-బోనస్ పేరుతో కాంగ్రెస్ బోగస్ మాటలు

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

పాకాల ఆయకట్టు రైతుల పంట పొలాలను వంద శాతం నీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆయకట్టు రైతుల కష్టాలను అర్థం చేసుకొని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్‌రావు సహకారంతో గోదారి జలాలను పాకాల సరస్సుకు తరలించి పూర్తి ఆయకట్టు నీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం



పాకాల సరస్సును సందర్శించి కట్టమీద నెలకొన్న కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు రెండు పంటలు పండించి వారికి అండగా ఉండాలని ఉద్దేశంతో పాకాల చెరువుకు 3టీఎంసీలు, రంగయ్య చెరువు ప్రాజెక్టుకు 2టీఎంసీలు, నీటిని అధికారికంగా కేటాయించినట్లు తెలిపారు. మొత్తం 5టీఎంసీల నీళ్లతో సుమారు 60వేల ఎకరాలకు నీరు అందుతుందని వారు వెల్లడించారు. స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో మరొకమారు రైతులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పి ఇంతవరకు రైతుల ఖాతాలలో బోనస్ పడలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో పాకాల వాగుపై మూడు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, రైతుల సౌకర్యార్థం పాకాల వాగుపై 3బ్రిడ్జిల నిర్మాణ పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, రామ సహాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, హట్య, మస్తాన్ లతో పాటు నాయకులు ఉన్నారు.

స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బండి ప్రవీణ్

నవతెలంగాణ-నర్సంపేట



స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా బండి ప్రవీణ్ నియమాకం అయ్యారు. హైద రాబాద్‌లోని గాంధీ భవన్‌లో స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఈ నియమాకాన్ని ప్రకటించారు. బండి ప్రవీణ్ నియ మాకం పట్ల పలువురు హర్షం వెలుబుచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించడానికి కరాటే దోహద పడుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. కరాటే మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలుగజేస్తాయన్నారు. క్రమశిక్షణ అలవర్చడమే కాకుండా ఆత్మ స్థైర్యాన్ని ఇస్తున్నందున విద్యార్థులు, యువత కరాటే నేర్చుకోవాలన్నారు. జిల్లాలో కరాటే అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ నియమాకానికి సహకారం అందించిన జిల్లా జనరల్ సెక్రటరీ రచ్చ శ్రీను బాబు, కోశాధికారి ఊరకొండ చంద్రశేఖర్, 13 మండలాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలకు ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే నాగరాజును కలిసిన ఎస్ఆర్‌నగర్ వాసులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆదివారం 14వ డివిజన్ ఎస్సార్ నగర్‌కు చెందిన గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు కలిశారు, ఈ సందర్భంగా ఎస్సార్ నగర్‌లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం ఇతర అ బి. వృ ద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం సమర్పించగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు కేతిరి రాజశేఖర్, ముదును నరసింహ, పసులాది మల్లయ్య, కొత్తకొండ రాజు, అంబాల సత్యం, దామెర కృష్ణ, తాళ్లపల్లి రమేశ, కేతిరి సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.



బల్దియా కమిషనర్ సీసీపై చర్యలు లేనట్టేనా..!

చక్రం తిప్పుతున్న ఓ వింగ్ ఉన్నతాధికారని ప్రచారం

ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్ పోలీసులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థలో కమిషనర్ సీసీ 10ఏళ్ల పాటు విధులు నిర్వర్తిస్తు ఆయన చేస్తున్న ఆగడాలు ప్రజలకు కళ్ళకు కనబడుతున్నాయని బల్దియలో పలువురు చర్చించు కుంటున్నారు. ఈ విషయంపై ఇటీవల నవతెలంగాణ దినపత్రికలో 'కమిషనర్ సీసీ యా మజాకా' అనే కథనం వెలువడిన విషయం విధితమే. సీసీపై బల్దియా కమిషనర్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. కమిషనర్ సీసీ ఓ ఉన్నతాధికారిని ఆశ్రయించడంతో ఆ ఉన్నతాధికారి ప్రత్యేక చొరవ తీసుకొని సీసీ పై కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా చక్రం తిప్పినారని ఆరోపణలు విన వస్తున్నాయి. నవతెలంగాణలో వెలువడిన కథనం చూసి కమిషనర్ మొదటగా సీసీపై సీరియస్‌గా ఉండడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక అనేక సందేహాలకు తావిస్తున్నదని గుసగుసలు వినిపిస్తున్నాయి. కమిషనర్ సీసీపై ఇంటలిజెన్స్ పోలీసులు కూడా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. కమిషనర్ సీసీ ఆగడాల పట్ల బహిర్గతంగా చర్చ సాగుతున్న విషయం వాస్తవమని బల్దియాలో బహిర్గతంగా చర్చ సాగుతున్నప్పటికీ కమిషనర్ దృష్టికి పోవట్లేదా లేదా చూసి చూడనట్లు ఉంటున్నారా అనేక సందేహాలు గోచరిస్తున్నాయి. బల్దియా కార్యాలయంలో కమిషనర్ సీసీపై నిష్ప క్షపాతంగా విచారణ జరిపితే అనేకమైన రహస్యాలు బట్టబయలు అవుతాయని పలువురు బహిర్గతంగా చర్చ సాగిస్తున్నారు. ఏదేమైనప్పటికీ బల్దియా కమిషనర్ సీసీపై నిష్పక్షపాతంగా విచారణ జరిపితే నిజ నిజాలు నిగ్గు తేలుతాయని గుసగుసలు వినవస్తున్నాయి. కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే..!

రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాల్సిందే..

-రెండు లక్షలు ప్రతి రైతుకు రుణమాపీ చేయాల్సిందే...

నవతెలంగాణ-పర్వతగిరి



రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.15వేలు ఇవ్వాల్సిందేనని ఆదివారం బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఏనుగల్లులో బ్యాంక్ ముందు గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మసాని వెంకట్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను తప్పనిసరిగా రూ.15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు భరోసాలో కోతలు విధించడం సరికాదని, రూ.రెండు లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని కోరారు. సన్న వడ్లకు ప్రభుత్వం చెల్లించే బోనస్ సైతం రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదని, ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని భావించాలంటే తప్పనిసరిగా రైతు భరోసాను రూ.15 వేలు ఎకరానికి చెల్లించాల్సిందేనని వెల్లడించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తక్కళ్లపెల్లి భాస్కర్ రావు, చౌటపల్లి మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు, మాజీ ఎంపీటీసీ లు కోల మల్లయ్య మాజీ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, డాక్టర్. లింగమూర్తి బిఆర్ఎస్ నాయకులు రైతులు పాలుగోన్నారు.

బాధిత కుటుంబాలకు 'అరూరి' పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన గంధం సాయిలు ఇటీవల మరణించగా ఆదివారం వర్ధన్నపేట మాజీ అరూరి రమేష్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మండలంలోని కొంకపాకలో అప్పుల బాధ భరించలేక యువరైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆయన వెళ్లి మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

31 డివిజన్ అభివృద్ధే లక్ష్యం

మంత్రి కొండా సురేఖ

పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నక్కలగుట్ట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్‌లో న్యూ శాయంపేట ధోణ గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో రూ.54లక్షలతో అంతర్గత రోడ్డు, సైడ్ డ్రైనేజీ, ఆలయ చుట్టూ గిరి ప్రదీక్షణ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ గోదా దేవి కళ్యాణ వేడుకలో పాల్గొని, ఆలయ ఆవరణలో ఉన్న గోశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు రమేష్, కృష్ణ, వేణు అధికారులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



తెలంగాణ నేత్ర, అవయవ దాతల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షుడిగా పి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

తెలంగాణ నేత్ర, అవయవదాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పి.ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి. అశోక్ ఎన్నికయారు. హైదరాబాద్ లో నీ అపోలో స్పెక్ట్రా ఆసు పత్రిలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడిగా కె.మల్లారెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షు డిగా జి.ఈశ్వర లింగం, గౌరవ అధ్యక్షుడిగా డి.ప్రసాద్ రావు, అసోసియేట్ అధ్యక్షులుగా నాగేశ్వరరావు, అశోక్, రామ్చరణ్, కోశాధికారిగా విజేందర్రెడ్డిలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అసో సియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల సంఘాల సహకారంతో నేత్ర, శరీర అవయవ దాతల అసోసియేషనన్ను బలోపేతం చేయాలన్నారు.



ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులకు హాజరైన రవీంద్రనాయక్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అఖిల భారత కాంగ్రెస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ట్రైకార్,ఆదివాసీ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ నాయకులకు శిక్షణ తరగతులు గత వారం రోజుల నుంచి నాగార్జున సాగర్‌లో నిర్వహించారు. ఆదివారం ముగింపు సమా వేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామచంద్రనాయక్, బాలు నాయక్, మందల సామేల్, పాల్గొన్నారు. మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎస్సీ, సబ్ ప్లాన్, ఐదవ షెడ్యూలు, మరికొన్ని చట్టాలను పగడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. శిక్షణ పొందిన నాయకులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ డిసిసి ఎస్టి సెల్ చైర్మన్ రవీంద్ర నాయక్ ప్రశంస పత్రం అందుకున్నారు.



సాయిసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ నయీంనగర్

వడ్డేపల్లిలోని సాయిసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం ఆదివారం ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు చైర్మన్ చిన్నాల రంగయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వాసుదేవరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస రావులు మాట్లాడుతూ వివిధ దేశాలలో తన ప్రసంగాలతో నవ తరానికి వివేకానంద ఉత్తేజం, నూతన దిశానిర్దేశం చేశారని కొని యాడారు. వివేకానంద ఆధునిక భారత నిర్మాణం కోసం ఎంతగానో పరి తపించారని అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మీప్రియ, వార్డెన్ అవినాష్, విద్యార్థులు చరణ్, వేణుమాధవ్, సన్నీ, బన్నీ, రేవంత్ పాల్గొన్నారు.



బాల రామునీ ప్రతిష్ట ద్వాదశి మహోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతిష్ట ద్వాదశి అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగి నేటికీ సంవత్సరం పూర్తి అయిన కారణంగా వార్షికోత్సవం దేశమంతా జరుగుతుంది. అందులో భాగంగా విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగరంలో హనుమకొండ లోజగదీష్ మందిరం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా బాదరాముని ప్రతిష్ట ద్వాదశి మహోత్సవం నిర్వహించారు. ముందుగా శాంతి హోమం అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం బలిదానంపై నకారసేవకుల ఆత్మ శాంతించాలని తర్వాత ఈ మందిరం నిర్మాణం వరకు జరిగిన పరిమాణాలు విభాగ్ కార్యదర్శి నంద్యాల చంద్రబాబు తెలిపారు. తర్వాత భజన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి సంఘ చాలా సంజీవ్ జి విశ్వహిందూ పరిషత్ వరంగల్ అధ్యక్షులు కేశిరెడ్డి జైపాల్‌రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు,విభాగ సహకార దర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్, వరంగల్ బజరంగ్దళ్ సంయోజక్ ఆదిత్య సాయి, విశ్వవిద్యాలయం ప్రకాండ అధ్యక్షుడు ఓం కుమార్, కాజీపేట్ ప్రఖండ అధ్యక్షుడు రామానుజన్, గోరక్ష ప్రముఖ నంగునూరు నాగరాజు అన్ని ప్రకండలోని కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



వ్యక్తిగత అభివృద్ధికి పొదుపు తోడ్పాటు

నవతెలంగాణ-హసన్‌పర్తి

పొదుపు వ్యక్తిగత అభి వృద్ధికి తోడ్పడుతుందని శ్రీ కంఠమహేశ్వర గౌడ పరపతి సంఘం అధ్యక్షులు చిర్ర సుమన్‌గౌడ్ అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధి ముచ్చర్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణంలో సంఘం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిర్ర సుమన్‌గౌడ్ మాట్లాడుతూ పొదుపు అనేది వ్యక్తి అభివృద్ధికి సహకరిస్తుందని, ఇతరులతో మానవత్వ సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేసిన వారికి సంఘం బలోపేతానికి సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హాజరైన సభ్యులకు బహుమతి ప్రదానం చేశారు.కార్యక్రమంలో కోశాధికారి మడూరి మనోహర్‌గౌడ్, చిర్ర రామన్నగౌడ్, తాబెట్టి రమేష్, రాజు, నాగరాజు, చలం, సంపత్, పున్నం, సత్యం, వెంకటేశ్వర్లు, దశరథం, శశిధర్, రాజ్‌కుమార్, బుచ్చిరాజు, రాజేష్, వంశీ, తిరుమల్ సభ్యులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కామారం గ్రామానికి చెందిన ఎలాగొండ సారమ్మ మృతి ఆదివారం చెందింది. విషయం తెలుసుకున్న కామారం బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తోట కుమారస్వామి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాసర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు కే కిషన్‌రెడ్డి, ఎలగొండ ప్రభాకర్‌లు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సారమ్మ కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు రుణమాఫీ, సకాలంలో ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో, సిరిసంపదలతో సమద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని యువతను మంత్రి కోరారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని మంత్రి సురేఖ భగవంతుని ప్రార్థించారు.



ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను జిల్లా యువజన, క్రీడాశాఖ, నెహ్రూ యువ కేంద్రం వారంగల్ సంయుక్తంగా నిర్వహించాయి. సభకు అధ్యక్షత వహించిన జిల్లా యువజన క్రీడాశాఖ సూపరింటెండెంట్ విజయశ్రీ, ప్రధాన అతిథిగా పాల్గొన్న జాతీయ యువజన పురస్కార గ్రహీత డాక్టర్ మండల పరశురాములు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ గొప్ప ఆధ్యాత్మిక శిఖర పురుషుల్లో ఒకరు అని పేర్కొన్నారు. ఆయన జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడుతున్నాయని, ఆయన దేశానికి ప్రతీకగా నిలిచే గొప్ప నాయకుడని తెలిపారు.స్వామి వివేకానంద యువతకు ప్రేరణగా నిలిచారని, ఆయన ఇచ్చిన నైతిక సందేశాలు గ్లోబల్ యూత్‌కి మార్గదర్శకంగా మారాయని చెప్పిన మండల పరశు రాములు నేటి యువత నైతిక విలువలను అనుసరించకపోవడం, ఎక్కువగా డ్రగ్స్ మొబైల్ ఫోన్లపై అధికంగా ఆధారపడడం దేశ యువతకు ప్రమాదకర సంకేతం అని ఆవేదన వ్యక్తం చేశారు. చింతల అన్వేష్ డిప్యూటీ డైరెక్టర్, నెహ్రూ యువ కేంద్రం మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో యువకుల భాగస్వామ్యానికి యువజన సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్రం గ్రామ అభివద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకత్వం, సహాయాన్ని అందిస్తుందని, యువత మై భారత్ వేదికను అనుసరించి స్వామి వివేకానంద సందేశాలను ఆచరించాలని చెప్పారు.ఈ కార్య



క్రమంలో జాతీయ యువజన పురస్కార గ్రహీత డా. అకులపెల్లి మధు, యువజన పురస్కార గ్రహీత గంగోజు నరేష్, జూనియర్ అసిస్టెంట్ వీ. శ్రీనివాస్, నైపుణ్యాభివద్ధి శిక్షకులు శైలజ, సుమండా సోని, బొడ్డు నేటిషా, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా ఖాన్, తెలంగాణ సెపక్తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రెడ్‌క్రాస్ భవన్‌లో చైర్మన్, పాలకవర్గ సభ్యులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత తమ లక్ష్యసాధన కొరకు వివేకానందుని మార్గాన్ని అనుసరించాలన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేస్తూ సంక్రాంతి పండుగకు పతంగులు ఎగురవేస్తూ, ముగ్గులు వేయడం ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ముగ్గుల పోటీల కన్వీనర్‌గా చెన్నమనేని జయశ్రీ నిర్వహించారు. ముగ్గుల పోటీల విజేతలకు మొదటి బహు మతి యం. స్వాతి కు రూ. 3,000 , రెండవ బహు మతి వి. సౌందర్య, కె. స్వామిని కి 2,000, మూడవ బహుమతి బి. స్వప్నలకు 1,000 లు, కన్సో లేషన్ బహుమతులు వనమాల, రేణుక, లావణ్య బహుమతులు అందజేశారు. మిగితా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందచేశారు. అనంతరం రెడ్ క్రాస్ సిబ్బందికి సంక్రాంతి పండుగ కానుకగా ప్రెస్టేజ్ రైస్ కుక్కర్‌లను అందచేసినారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి. శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, చెన్నమనేని జయశ్రీ, బాశెట్టి హరిప్రసాద్ , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దామెర : భారతీయ యువతకు స్పూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి సందర్బంగా దామెర మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రాజకుమార్ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర్ విజయచందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మాదారపు రతన్ కుమార్, సూర చందర్, సంతోష్, రమణారెడ్డి, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్,విశ్వ కళారత్న పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో హైదరా బాదులోని త్యాగరాజ గాన సభలో ఏర్పాటు చేసిన స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమానికి వరంగల్ కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శాంతికృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవనే పరమాత్మని సేవగా భావించి నిస్సహాయులకు సహాయాన్ని అందజేయాలని స్వామీ వివేకానంద జాతీయ



పురస్కార గ్రహీతలను కోరారు. ఘనమైన భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానందుడని వారి మార్గాన్ని అనుసరించి మానవతా విలువల్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వ్యవస్థాపక చైర్మన్, పోలోజు రాజకుమార్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో,సమాజ సేవలో విశేష కషి చేసిన వారిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక తరపున పురస్కా రాలను ప్రధానం చేస్తున్నామని, సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.అతిథుల సమక్షంలో సరస్వతీ మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విభిన్న రంగాలలో విశేష కషి చేసిన వారికి జాతీయ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పనపల్లి భాస్కరాచారి, ప్రఖ్యాత చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు,అమత పూడి రేవతి, వివిధ రంగాలలో సామాజిక సేవలు అందిస్తున్న పలువురితో పాటు,పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పనులకు లింకు పెట్టొద్దు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఇస్తామన్నా దానికి 20రోజులు గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లిన వారిని పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించి దీనికి లింకు పెట్టడం సరైంది కాదని, దీంతోపాటు పట్టణ ప్రాంతానికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య, మండల కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, నాగరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారులలోకి వచ్చిన తర్వాత ఈ స్కీముకు గ్రామీణ ఉపాధి హామీ పనులు 20రోజులు చేసి ఉంటేనే ఈ స్కీముకు అర్హులని షరతులు పెట్టిందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంత నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కాడబోయిన లింగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పనులకు లింకు లేకుండా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని నిరుపేదలకు అందరికీ షరతులు లేకుండా ఈ స్కీమ్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే భూమిలేని పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మల్లికార్జునస్వామినిదర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మల్లికార్జునస్వామి-2025 బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్‌రావు తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులకు స్వామి కండువా కప్పి వేదమంత్రాలతో అందరినీ



ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకుని ఉత్సవాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఈవో కార్యాలయంలోఉత్సవ కమిటీ సభ్యులకు శాలువాలతో సత్కరించి ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు వివరించారు. ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ధర్మకర్తలు, ఆలయ ఈవో నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వయనాడు పార్లమెంటు సభ్యురాలు ప్రియాంకగాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం 47వ డివిజన్‌లో 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్ అధ్యక్షత వహించగా డీజిల్ కాలనీ చౌరస్తాలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి హాజరై కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పసునూరి మనోహర్, కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మాట్లాడుతూ తండ్రి రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాజకీయం నేర్చిన ప్రియాంక గాంధీ తండ్రి మరణించిన తర్వాత తల్లి సోనియాగాంధీకి అన్న రాహుల్‌గాంధీకి చేదోడు వాదోడుగా ఉంటూ మనోధైర్యాన్నిస్తూ రాజకీయంగా ముందుకు వెళ్తున్న ప్రియాంక గాంధీ తన నానమ్మ ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పోలికలతో పుట్టి ఆమె ఆలోచన విధానంలో ముందుకు నడుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, తమ్ముడి మధు, కాంపల్లి లక్ష్మణ్, 47వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు బిలాల్(బబ్లు), తిరుపతి శ్రీనివాస్, పొలిమేర గోపి, గాదె సామిల్, దుపెల్లి రవి, శేఖర్ మాచర్ల, ఇల్లందుల ఐలయ్య, భత్తుల సమ్మయ్య, సిరిసపెల్లి ప్రభాకర్ రావు, మేఘరాజు సుభాష్, ఆర్ మల్లయ్య, జవాజి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



లక్కమారి కాపు సంఘం అధ్యక్షులుగా పి.రాజు కుమార్

నవతెలంగాణ-ఆత్మకూరు

లక్క మారి కాపుల సంఘం ఆత్మకూరు మండల అధ్యక్షులుగా పెండ్లి రాజకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని అక్కంపేట పెద్దాపురం గ్రామాలకు చెందిన లక్క మారి కాపు కుల సభ్యుల సమావేశం అగ్రంపాడులోని సమ్మక్క-సారక్క గద్దెల వద్ద ఆదివారం సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె రవి ,రాష్ట్ర కోశాధికారి పెండ్లి తిరుపతి జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్లి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం కులపరమైన అభివృద్ధి, రాజకీయ అభివృద్ధి, రిజర్వేషన్ల విధివిధానాలు, కార్పొరేషన్ ఏర్పాటు కోసం వినతి, సంఘ భవన నిర్మాణం గురించి విచ్చేసిన రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు వివరించారు. మండలంలోని లక్కమారికాపు కుల సభ్యులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ ధ్యక్షులుగా చెంచు ప్రభాకర్, అధ్యక్షులుగా పెండ్లి రాజుకుమార్, ఉపాధ్యక్షుడిగా పెండ్లి రాజు ప్రధాన కార్యదర్శిగా గోనెరాజు, సహాయ కార్యదర్శిగా ఎరుకల సుమన్, కోశాధికారిగా కడుదల రాజేందర్, సభ్యులుగా తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



'అలుగుబెల్లి' అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం కాకతీయ యూని వర్సిటీలోని పరీక్షల విభాగంలో ఓటర్లను కలిసి ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, అధ్యాపకులు డాక్టర్ నవీన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కుమార్ స్వామి, డాక్టర్ కవిత, డాక్టర్ హరి శంకర్, మోహన్ పాల్గొన్నారు



కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం పెంచి కలపేట్, ఆత్మకూరు గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు జిలపెల్లి అచ్చాలు, బాషబోయిన రవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మీతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, బిఆర్‌ఎస్ నాయకులు భాష బోయిన సాగర్, నత్తి సుధాకర్ ,బయ్య పైడి,కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



పండగకి ఊరెళ్తే జాగ్రత్తలు తీసుకోండి

హసన్‌పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

పండగకి ఊరెళ్లే వారు ఇంటి భద్రత గుర్తించి పలు సూచనలు పాటించాలని హసన్‌పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు మండల ప్రజలను ఒక ప్రకటనలో తెలిపారు. ఊరుకు వెళ్లే ముందు పేపర్, పాల ప్యాకెట్ వాళ్లని మీరు వచ్చే వరకు రావద్దని చెప్పాలని, ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో దాచుకోవాలని తెలిపారు. ఇంట్లో సీసీ కెమెరాలు పని చేస్తున్నయో లేవో చెక్ చేసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో, హాల్లో లైట్ వెలిగేలా చూసుకోవాలని, ఇంటి ముందు ప్రతిరోజూ శుభ్రం చేయుమని పనివాళ్లకు చెప్పాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయుమని సీఐ చేరాలు ప్రజలను కోరారు.



ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

నవతెలంగాణ-దామెర

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు సభను విజయ వంతం చేయాలని మండలంలోని పులుకుర్తి గ్రామంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ఏ బి సి డి ల వర్గీకరణ ఎవరి వాటా వారికే దక్కలని దామెర మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు ప్రదర్శనలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ మాదిగ, సుధాకర్ మాదిగ, యాకోబు మాదిగ, అజయ్ మాదిగ, కోటి మాదిగ, సతీష్ మాదిగ, రాజు మాదిగ, వెంకటేష్ మాదిగ, బాబు మాదిగ, సంజీవరావు తదితరులు డప్పు కళాకారులు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.



మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆదివారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యా వచనం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు లక్షలాది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు నిర్వాహకులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్ల కొండలో ఇటీవల అనారోగ్యంతో మహ్మద్ యాకూబీ మర ణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం గ్రామ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్య రాజు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వల్లందాస్ నరసయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ జుట్టుకొండ రమేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ మండల నరకుడు రవీందర్, పర్వతగిరి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి దర్గా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ నెల 16,17,18లలో జరిగే దర్గా ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఆయన దర్గా సందర్శించి ఏర్పాట్లను.ఈ దర్గా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా దర్గా పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించి వక్ఫ్ బోర్డు సిబ్బందికి, గ్రామపంచాయతీ సిబ్బందికి, వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్‌కు తగు సూచనలను చేశారు. దర్గా సిబ్బంది పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ఉర్సు ఉత్సవాలలో అలసత్వం వహించకుండా విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు.



నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం జనవరి 13, 2025

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2006-2007 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత 18 సంవత్సరాల క్రితం తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పాత అనుభవాలను, జ్ఞాపకాలను ఒక్కొరినొక్కరు నెమరు వేసుకున్నారు. అలనాటి గురువులైన పిలుపు సురేందర్, శ్రీనివాస్, తోట రాజు,కనుక రాజు, బిమయ్య, మాధవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్‌గా వసంత శ్రీనివాస్

సన్మానించిన దనసరి సూర్య



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం బానాజీబంధం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వసంత శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్‌గా నియామకం అయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య పాల్గొని శ్రీనుని సన్మానించారు. అనంతరం డైరెక్టర్ పదవి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. సూర్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులను పార్టీ కంటికి రెప్పలా చూసుకుంటుందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ములుగు జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో అర్హులను గుర్తించాలి



నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు అర్హులను గుర్తించాలని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ కుమారస్వామి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో, ఎల్ భాస్కర్, ఏపీవో సిహెచ్ రాజు. వ్యవసాయ అధికారి డి ఐలయ్య ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు పథకాల పై చర్చించారు. వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితా తయారు చేయాలని, అర్హులకు వ్యవసాయ కూలీలను లబ్ధిదారులుగా గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక మండల స్థాయి, గ్రామస్థాయిలో రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయశాఖ అధికారులతో సంబంధిత కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ముసాయిదా జాబితాను తయారు చేయాలన్నారు. 21 నుండ 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభలు ఏర్పాటుచేసి ముసాయిదాపై పరిశీలనకు, అభ్యంతరాలు తెలుపుటకు, ఆమోదానికి ప్రవేశపెడతామన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు గ్రామసభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ఒకరోజు ముందు గ్రామాల్లో డప్పు చాటింపు నిర్వహించాలని తెలిపారు. గిర్దవర్ రహమత్ పాష, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయదలచుకున్న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ సంక్షేమ పథకాల అమలు సంబంధించి అవగాహన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మాట్లాడారు. ఈనెల 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వివిధ సంక్షేమ పథకాలలో గ్రామ సభ ద్వారా నిర్ణయించిన అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేసిన వారికి తుది ఉత్తర్వులు విడుదల అవుతాయన్నారు. ఉపాధి హామీ ఏపిఓ రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 31 వరకు 20 రోజులు నుండి అంత కంటే ఎక్కువ పనిదినాలు పని చేసిన జాబ్ కార్డు ఉన్న కుటుంబాలను గుర్తించాలన్నారు. గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి తీర్మానం చేసి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు వివరాలు కలెక్టర్ కు పంపిస్తామన్నారు. తహసీల్దార్ ప్రహ్లద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, అగ్రికల్చర్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

మండలపరిషత్ కార్యాలయంలో...

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు తదితర పథకాలపై వివిధశాఖల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24లో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని తెలిపారు. డిపిటి పద్ధతిలో నిధులు వ్యవసాయ కూలీ కుటుంబ యజమాని ఖాతాకు జమ చేయబడుతాయని తెలిపారు. ఉపాది ఏపీఓ హరీష్, ఎంపీడీఓ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో 25వ వార్డు కౌన్సిలర్ సజ్జనపు స్వామి రాధిక ఆధ్వర్యంలో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ముత్యాలముగ్గులను పరి శీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారదర్శకంగా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని గత పాలకులు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేస్తే తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా భూపాలపల్లి నియోజకవర్గం తయారు చేస్తామని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకులు రామ్ నర్సింహారెడ్డి, బుర్ర కొమురయ్య, పోనకంటి శ్రీనివాస్, కేతరాజు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నియోజకవర్గంలోని పేదలం దరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తా నని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా మంజూర్‌నగర్‌లో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బిళ్ల రాజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం కార్యమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా సంఘం 2025 క్యాలం డర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో 37 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే కార్పొరేషన్ డైరెక్టర్ల నియా మకం చేపట్టి విధి విధానాలు రూపొందిస్తామన్నారు. నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో సంఘం ద్వారా పేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ వరదల సమయంలో మోరాంచపల్లి గ్రామంలో 103 కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచామన్నారు. మేడారం భక్తులకు సేవలు అందిం చామని, దేశంలో జరిగిన పలు విపత్తుల్లో పేదలకు సహాయ సహకారాలు అందించమన్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మరెడ్డి, కటంగురి రామ్ నర్సింహా రెడ్డి, బిళ్ల రాజిరెడ్డి, కోశాధికారి దామోదర్ రెడ్డి, పాగె మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సియేచ్ రవీందర్ రెడ్డి, కటంగూరి రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, గండ్ర హరీష్ రెడ్డి, మందల రవీందర్ రెడ్డి, పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లాలో జరిగింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై 2025 క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్‌రావు సమక్షంలో ఆవిష్కరించారు. వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్‌రావు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో జిల్లాలోని వెలమల సంఘం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్‌రావు, కోశాధికారి బోంపల్లి గోవర్ధన్‌రావు, ప్రచార కార్యదర్శి కొలుగూరి సంజీవరావు, ఉపాధ్యక్షులు పుల్లూరి బాబురావు, అయిలినేని నవీన్ కుమార్, జాయింట్ సెక్రటరీ తీగెల అశోక్ రావు, వీరమనేని సుధాకర్ రావు, యం పీ పి మలహల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-గణపురం

రహదారి భద్రత నిబంధనలు పాటించి, ప్రమాదాలను నివారించాలని గణపురం ఎస్సై రేఖ అశోక్, ఎంవీఐ శ్రీనివాస్ సుందర్‌లాల్ తెలిపారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జిల్లా రవాణా శాఖ, పోలీస్‌ల ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నేటి నుంచి ఈనెల 31 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదకు గల కారణాలు అతివేగం, ఓవర్టేక్ చేయడం అన్నారు. వీటిని నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం పోలీసులు రాజు, తదితరులు పాల్గొన్నారు



పార్టీ బలపేతానికి కృషి చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-చిట్యాల

మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తిరునహరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా జాలిగపు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బాసాని ఓదెలు కార్యదర్శి:బోలావెన రవి కోశాధికారి మొగిలి సంతోష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిగురు రాజుకుమార్, ముఖ్య సలహాదారులుగా తోట రాజయ్య, మ్యకల మొగిలి, దొంగారి రామన్న, నూనెటి రవి, తొర్న్ రాజు, లక్కాకుల రాజయ్య, నలిమెల మల్లేష్, రైతు కమిటీ అధ్యక్షులుగా గంపల నర్సయ్య ఉపాధ్యక్షులుగా అల్లం రాజు, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మనేణ రాజయ్య, యూత్ కమిటీ అధ్యక్షులుగా చిగురు నరేష్, ఉపాధ్యక్షులుగా పాక బాలకృష్ణ ప్రధాన కార్యదర్శిగా దొడ్డే నాగార్జున, కార్యదర్శిగా దొంగరి చందు కోశాధికారిగా బాపని రమేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే బీసీ సెల్ కమిటీ, ఎస్సీ సెల్ కమిటీని ఎన్నుకున్నారు. సీనియర్ నాయకులు పిట్ట సురేష్, మడికొండ రవీందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు మండల నాయకులు, దొడ్డే శంకర్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల లబ్ధి కోసమే సంక్షేమ పథకాల ఆశ

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జీ బడే నాగజ్యోతి

స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ ఎంపిక



నవతెలంగాణ -తాడ్వాయి

స్థానిక ఎన్నికల లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ఆశ చూపెడుతుందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఆదివారం మేడారంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దండుల మల్లయ్య, దిద్దీ మోహన్‌రావు, రామస్వామి శ్రీనివాసరెడ్డి, రాజమౌళి, కొండూరి నరేష్, జీడి బాబు గోపనబోయిన కొమురయ్య, పాయం నరసింహారావుతో స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రకటించారని, ఇప్పటికీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్‌గా మారాడని విమర్శించారు. జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ గడిచిన ఏడాది కాలంలోనే లక్ష కోట్ల అప్పు చేసిందన్నారు. నాడు కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గులాబీ సైనికులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి, సైనికుల పనిచేసే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, కొండూరి నరేష్, మాదారి రామయ్య ,ముంద్రాతి రాజ మౌళి, ఎనగందుల బాపిరెడ్డి, చిడం బాబురావు, శివరాజు, 200 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రవిచందర్

నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ వయనాడ్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి పార్లమెంట్ లో అడుగు పెట్టిన ప్రియాంకగాంధీ మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్‌రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి



నవతెలంగాణ -తాడ్వాయి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ ము లుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థా నిక ఎన్నికల కోసం మండలంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం కోసం బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీని ఆదివారం నియమించారు. మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య నేతృత్వంలో కొండూరి నరేష్, దిడ్డి మోహన్ రావు, ఆర్ శ్రీనివాస్‌రెడ్డి, రాజమౌళి, జీడి బాబు, గోపనపల్లి కొమురయ్య, పాయం నర్సిం గరావు సభ్యులుగా స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మండలంలో అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ గెలుపొందేలా ప్రయత్నించాలన్నారు. ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రతికార పాలనను ఓటుతో తిరస్కరించే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమి టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

కేజీకేఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్యగౌడ్

నవతెలంగాణ -తాడ్వాయి

కల్లు గీత కార్మికుల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని కల్లు గీత కార్మిక సంఘం(కేజీకేఎస్) ములుగు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులి నరసయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కాటాపూర్ తాటి వనంలో కళ్ళు గీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్‌ను ఈత కార్మికులతో కలిసి ఆవిష్కరించి వారు మాట్లాడారు. గీత కార్మికులందరికి ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ తేడా లేకుండా సేఫ్టీ మోకులు, టూ వీలర్ బైక్‌లు అందించాలని డిమాండ్ చేశారు. 50ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి గీత వృత్తి పింఛన్ రూ.4వేలు తక్షణమే అందించాలని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీహాల్ నిర్మించాలని కోరారు. ప్రతి సొసైటీకి కాటమయ్య ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయాలన్నారు. గీతకార్మికుల సొసైటీలను పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు ఎక్స్ గ్రేషియా, వృత్తి పింఛన్ ఎస్టి సర్టిఫికెట్లు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్, మండల నాయకులు గండు సదయ్య, మాజీ సర్పంచ్ పులి నర్సయ్యగౌడ్, జిల్లా సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య గౌడ్, తడక రవీందర్ గౌడ్, పాలకుర్తి మధు, బెల్లంకొండ రాజమౌళి గడ్డం రాములు, పులి రవి, పులి రాజు, కెక్కర్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సమ్మయ్యకు ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మండల కేంద్రంలోని ఘనపురానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, రచయిత డాక్టర్ తాళ్లపల్లి వెంకట సమ్మయ్యగౌడ్‌ను ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శాలువాతో ఘనంగా సన్మానించారు.

స్నేహితునికి ఆర్థికసాయం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి 10వ తరగతి మిత్రులు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్లితే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు కాసింపల్లి గ్రామానికి చెందిన పంపు ఆపరేటర్ మోకిడి శ్రీనివాస్ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇటీవల హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. అప్పటినుండి ఇంట్లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న జంగేడు జెడిఎస్ఎస్ పాఠశాలలో శ్రీనివాస్‌తో కలిసి 10వ తరగతి చదువుకున్న 2002-03 బ్యాచ్ స్నేహితులు అందరు కలిసి రూ.26,500 ఆదివారం శ్రీనివాస్‌కు అందజేశారు. మోకిడి శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌స్నేహితులు పాల్గొన్నారు.

బాధితులకు మొబైల్ ఫోన్‌లు అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్లకు చెందిన అజ్మీర రజిత తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకుంది. పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ట్రేస్ చేసి గుర్తించి తిరిగి బాధితురాలికి ఆదివారం అందజేశారు. టేకుమట్ల ఎస్ఐ జి ప్రసాద్ ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి వరంగల్‌లో ఓ వ్యక్తి వద్ద ఉన్నట్టు గుర్తించి బాధితురాలికి అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, మల్లయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ గ్రామానికి చెందిన మీర్జా ముబీం తనకు చెందిన మొబైల్ ఫోనును పోగొట్టుకున్నాడు. కాగా మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌ద్వారా ట్రేస్ చేసి పట్టుకుని ఆదివారం బాధితుడికి ఫోన్‌ను అందజేసినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.



బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామంలో పర్లపెల్లి రవి తండ్రి రాజపోషయ్య సిఆర్‌పల్లికి చెందిన గుడెపు సంపత్ ఇటీవల మరణించారు. ఆదివారం బాధిత కుటుంబాలను చిట్యాల మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల అధ్యక్షులు అల్లం రవీందర్ పరామర్శించారు. మండల నాయకులు మడికొండ రవీందర్‌రావ్, రమణాచారీ, నవాబుపేట గ్రామ నాయకులు సాద రాజు, వలబోజు నరేష్, మహ్మద్ రఫీ, పప్పు శీను, అమనగంటి శ్రీకాంత్, సాధ రాజేష్,దేవునూరి మనోహర్,పప్పు సాగర్, చింతనిప్పుల ఏశ్వంత్, ఇస్సంపెల్లి రాములు, పర్లపెళ్ళి సాంబయ్య, చెరిపెల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లాస్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభం

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య

నవతెలంగాణ -ములుగు

జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడలను ఆదివారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం వారి క్రీడా నైపుణ్యాన్ని సమాజానికి పరిచయం చేయడం కోసం క్రీడలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐని అభినందించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, చింతనిప్పుల బిక్షపతి, బొచ్చు, సమ్మయ్య మెట్టవాడ తిరుపతి, జైపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలవల రవీందర్, డీవైఎఫ్ఐ మండల నాయకులు కోడపాక చంటి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు మోరే లక్ష్మణ్, దిగొండ భారత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాన్ని అందిస్తా : దనసరి సూర్య

నవతెలంగాణ - ములుగు (కన్నాయిగూడెం)

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం ప్రయత్నించాలని, క్రీడాకారులకు ప్రోత్సాన్ని అందిస్తానని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు.యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో జరుగుతున్న జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు సూర్య హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం సూర్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన టోర్నమెంట్‌ను ఉల్లాసంగా జరుపుకోవాలని అన్నారు. అనంతరం కన్నాయిగూడెం ఎస్సై ఇనుగాల వెంకటేష్ మాట్లాడుతూ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన యూత్ కాంగ్రెస్‌కు అభినందనలు తెలిపారు. యువత క్రీడాల్లో రాణించాలని మా ప్రోత్సాహం ఎప్పటికి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నేపాల్‌రావు, యువజన కాంగ్రెస్ జిల్లా కోశాధికారి అకుతోట అన్వేష్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, గోవిందరావు పేట మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సునార్కని సాంబశివ, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన సిరికొండ కుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3500తోపాటు 50 కేజీల బియ్యాన్ని అందించినట్లు తెలిపారు. కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, యూత్ నాయకులు పెండెం శ్రీకాంత్, తుమ్మల శివ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవం సందర్భంగ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలను ఆదివారం 11వ వార్డు, 12వ వార్డు యువకులకు మినీ స్టేడియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు శ్రీరాం శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి యువకులు స్నేహపూర్వక వాతావరణం లో పోటీలో పాల్గొనాలన్నారు. ఈ పోటీలో మొదటి బహుమతి గాను 5000రూపాయలు రెండవ బహుమతి గాను 2000 అందిస్తారని, క్రికెట్ ఆడే యువకులకు క్రికెట్ సామాగ్రి అంది ఇస్తారని చెప్పారు. క్రికెట్ టోర్నీని 11వ వార్డు అధ్యక్షులు యెనగందుల వెంకటేష్,12 వ అధ్యక్షులు వంగ యుగేందర్ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస, యూత్ అధ్యక్షులు బత్తిని వెంకటేష్, బిట్ల నాగేంద్ర బాబు,బత్తిని కిషోర్,కొండ కిరణ్ తదిదరులు పాల్గొన్నారు.



దేవాదుల కాలువలు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆదివారం మండలంలోని లింగాలఘనపురం, కళ్లెం, చిక్కులోనిగూడెం, మందోనిగూడెం, నాగారం,నెల్లూట్ల గ్రామాలలోని 18,16,15కాలువలను లింగాలఘనపురం మండల అధ్యక్షులు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో పరిశీలించి ఆదివారం ఆయా అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి దాదాపు అన్ని గ్రామాల చెరువులకు నీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్లా శ్రీశైలం ,జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి, జనగామ మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ , మాజీ ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, గవ్వల మల్లేశం ,మండల ఉపాధ్యక్షులు పడిదే రాజశేఖర్, జిల్లా నాయకులు బెజ్జం ఆంజనేయులు, నాగారం మాజీ సర్పంచ్ బోట్ల భాస్కర్, వడ్డీచర్ల మాజీ ఉపసర్పంచ్ చిటుకుల వెంకటేష్ ,లింగాలఘనపురం గ్రామశాఖ అధ్యక్షులు రాజారవీందర్ పాల్గొన్నారు.



ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ శ్రీనివాస్, మేకల సమ్మయ్య,డీసీసీ కార్యదర్శి బంగి భాస్కర్, డీసీసీ జాయింట్ సెక్రటరీ గొలుసులు దుర్గేష్, గంగం బుచ్చిరెడ్డి, బంధారం క్రాంతి, పట్టణ వార్డు అధ్యక్షులు మల్లారెడ్డి, మచ్చ ప్రవీణ్, నోముల రాజు, భైరగోని రఘు, అర్షద్ రహమాన్,బీర్ల సత్యనారాయణ పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యదర్శి వంగాళ కళ్యాణి, టౌన్ అధ్యక్షురాలు జక్కుల అనిత, రాష్ట్ర కార్యదర్శి బుర్రెడ్డి శ్రీలత,జనగామ మండల అధ్యక్షురాలు జయ, అండాలు, అన్నపూర్ణ, మున్నీబేగం, శ్రీలత, ఉమామహేశ్వరి, సక్కుబాయి పాల్గొన్నారు

కొడకండ్ల : ఎన్ఎస్‌యుఐ పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు హరగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం వడ్డీచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగా వైభావంగా జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ లింగాల ఘనపురం స్థానిక నేత కాంటెస్టెడ్ జెడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు 'పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మండలం పార్టీ అధ్యక్షులు, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కొల్లూరి శివ కుమార్, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, సాంస్కృతిక సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ నర్సయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు, మాజీ సర్పంచ్ కడారి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ చిటికల వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు ఎండీ అబ్బాస్, దేవస్థాన డైరెక్టర్ పసుమూరు ఉపేందర్, బీమా రాజు, జోగు పరశు రాములు, కానుగంటి కిష్టయ్య, దయ్యాల అంజయ్య, సానిక భద్రయ్య ,దూసరి సోమ నరసయ్య ,రంగారెడ్డి ,దుసరి శంకర , చల్ల సత్యం ,వంగ ఉప్పలయ్య ,గండి కుమార్ యూత్ అధ్యక్షులు సందీప్, క్రికెట్ ప్లేయర్స్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన గోధుమల మహేష్ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మాజీ ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి అమరేందర్‌రెడ్డిలు ఆ కుటుంబానికి 50కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ డైరెక్టర్ కుమార్ తో పటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండలంలోని చాగల్లు గ్రామంలో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో 17వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం రెండో రోజు సాగుతున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సుమారు 60కిపైగా కబడ్డీ జట్టు ఈపోటీల్లో తలపడతున్నట్లు పేర్కొన్నారు. నేటితో ఆటలు ముగుస్తాయని అన్నారు. గెలుపొందిన జట్లకు నగదుబహుమతి, జ్ఞాపిక ప్రశంసాపత్రం అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో స్వాగత్ యూత్ గౌరవ అధ్యక్షులు పోగుల సారంగపాణి, యూత్ అధ్యక్షులు కూన రాజు,ఉపాధ్యక్షులు రామంచరాజు, కార్యదర్శి కూన రమేష్, కోశాధికారి అన్నెపు అనిల్, సహాయ కార్యదర్శి సొన్నాయిల ప్రజేష్, స్పోర్ట్ కార్యదర్శి అల్లాడి అనిల్, దోమల అరుణ్, వడ్లకొండ కిషోర్, కార్యవర్గ సభ్యులు సొన్నాయిల సురేష్, రంగు యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్, పీఈటీలు చందర్, అన్నెపు కుమార్, రాజు, చింతకింది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేయడంతో పాటు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో గత 15 ఏళ్లుగా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడంలో ఆనాటి పాలకులు నిర్లక్ష్యం వహించారని వివరించారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు పూర్తి కాకపోవడంతో రైతులకు నేటికీ సాగునీరు అందడం లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రిజర్వాయర్ పనులు, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత విద్య అందని ద్రాక్షల మారిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీకి నోచుకోలేదని, అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేందుకు అనుమతించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవితాల్లో అద్భుతమైన మార్పును తీసుకు వస్తున్నాయని, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని సీఎంకు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పాలకుర్తి



నియోజకవర్గానికి అదనంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని తెలిపారు. కొడకండ్ల మండలంలో మినీ టెక్స్టైల్స్ పార్కు పనుల్లో వేగం పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ను కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు దష్టి పెట్టాలని, సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని కోరడంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిలో తీర్చి దిద్దుతామని భరోసా ఇచ్చారని అన్నారు.

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజలు ఆనందోత్సవాలతో సంక్రాంతి వేడుకలను జరుపుకోవాలని కోరారు. తెలంగాణకు సంక్రాంతి పిండి వంటలు ప్రత్యేక స్ఫూర్తినిస్తాయన్నారు. పిండి వంటలతోనే సంక్రాంతి పండుగకు తెలంగాణలో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం కృషి

తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి
ఉమ్మడి జిల్లా కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి, క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి తెలిపారు. పాలకుర్తి గ్రామానికి చెందిన యువ చైతన్య యూత్ 11 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలను మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, ఎస్సై లింగారెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంట రవీందర్ తో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకొని, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు దోహదపడతాయని అన్నారు. యువ చైతన్య యూత్ 11 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వామి వివేకానందుని స్ఫూర్తితో క్రీడాకారులు దేశ భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని, క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. దేశానికి యువత పట్టుకొమ్మలని, యువశక్తి దేశానికి



అవసరమని తెలిపారు. క్రీడల పట్ల యువత ప్రత్యేక దష్టి పెట్టాలని ఆకాంక్షించారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో యువత పయనించినప్పుడే దేశానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. గంజాయి, మత్తు పానీయాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడంలో యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, యువ చైతన్య యూత్ గౌరవాధ్యక్షులు మారం శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ఎడవల్లి సోమేశ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, యూత్ బాధ్యులు సందీప్, శ్రీకాంత్, రఘు, నాగరాజు, నాయకులు వెంకన్న, ఎల్లయ్య, పీడీలు శ్రీనివాస్, సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పాడిరైతులను ప్రోత్సహించాలి

స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమా శర్మ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

గ్రామీణ ప్రాంతాల పాడి రైతులను ప్రోత్సహించాలని స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమాశర్మ అన్నారు. ఆదివారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో సుమిత్ర మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని 162వ జయంతి సందర్భంగా పాడిరైతులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఏసీపీ మాట్లాడుతూ ఆరోగ్యం సజావుగా ఉండాలంటే సహజ సిద్ధమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. పాడిరైతులు కష్టపడి పాలను సేకరించి జీవనం గడుపుతారని, అలాంటి కష్టజీవులకు బాసటగా నిలవాలని అన్నారు. పాడి ద్వారా వచ్చే పాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రస్తుత కాలంలో కల్తీ లేని ఆహార అలవాట్లు తప్పనిసరి అన్నారు. ఈకార్యక్రమంలో సీఐ జి. వేణు, చిల్పూర్ గుట్ట డైరెక్టర్ గోలి రాజశేఖర్, స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్ మొగుదుంపురం కిషోర్, నిషాబినా పీనేకా సంఘ వ్యవస్థాపకులు యంజాల



ప్రభాకర్, మాజీ సర్పంచ్ బూర్ల విష్ణు, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్, మహంకాళి రవీందర్, రాపర్తి సుధాకర్, మంగు వేదప్రకాష్, జొన్నల రాజేశ్వర్, సోమశేఖర్, నెల్లుట్ల రమాదేవి, పశువైద్యాధికారి డా.మౌనిక, వీటి శ్రీనివాస్, ఎస్సై రఘు రాం, ఎండి దస్తగిరి, కొకోటి రాంకిషన్, కొలనుపాక శరత్, యంజాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఐద్వా మండల కార్యదర్శి రాపర్తి రజిత ఆధ్వర్యంలో కమిటీ సభ్యురాలు రాపర్తి లక్ష్మి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా పాల్గొని మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళల పాత్ర ప్రశంసనీయమని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి కాంతులను అభ్యుదయ భావాలను తెలిపేలా రంగురంగుల ఆకర్షణీయమైన ముగ్గులు వేసి ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించారన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకూడదు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలంతా సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఎండి షబానా జిల్లా కమిటీ



సభ్యురాలు రాపర్తి రజిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు .ముగ్గుల పోటీలో పాల్గొన్న వారు రుచిత , ఉష, సుమలత ,రవళి, రోజా ,మౌనిక , అర్చన ,రక్షిత ,శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రమాదాల్లో గాయపడి రక్తంకోసం ఎదురు చూస్తున్న వారి కోసం ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్టేషన్ ఘనపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంబటి కిషన్ రాజు అన్నారు. ఆదివారం మండలంలోని లయన్స్ క్లబ్ భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు 50యూనిట్లు అందించిన దాతలకు పంపిణీ చేశారు. అనంతరం కిషన్ రాజు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వారంతా ఎలాంటి అపోహలకు గురికాకుండా రక్తదానం చేయవచ్చన్నారు. యువత రక్తదాన శిబిరానికి సహకరించినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలు పెంచేందుకు కషి చేయాలని కోరారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్



ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, డా. కరుణాకర్ రెడ్డి, గుండేటి సంపత్, సామల ఉపేందర్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, గట్టు రవి, రెడ్ క్రాస్ సిబ్బంది, యూత్ నాయకులు జీడి ప్రసాద్, మారేపల్లి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

కోతులాడించే వ్యక్తి హత్య

స్నేహితులపై అనుమానం
ముగ్గురుని అదుపులో తీసుకొని విచారిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-జనగామ

కోతులను ఆడించే వ్యక్తి హత్యకు గురైన సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌బాదుకు చెందిన వెంకన్న అనే వ్యక్తి గత 15 సంవత్సరాలుగా స్థానిక రైల్వే స్టేషన్‌లో ఉంటూ కోతులాడించే వీత్తిని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున హనుమకొండ రోడ్డులోని వినాయక బార్ వెనకాల హత్య చేసి గుర్తుపట్టకుండా ఉండడానికి పెట్రోల్ పోసి శవాన్ని తగలబెట్టారు. స్నేహితుల మధ్య డబ్బుల వివాదం కారణంతో ఈ హత్య జరుగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మూఢనమ్మకాలను వీడాలి

నవతెలంగాణ-నర్మెట్ట

జాగతి పోలీస్ కళా బందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రాత్రి 7:30 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు నర్మెట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చు పహాడ్ గ్రామంలో కొత్త చట్టాలను తెలియపరుస్తు, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్పు,చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ . గురించి అవగాహన కలిపారు.ఈ కార్యక్రమానికి. తరిగొప్పుల. ఎస్సై శ్రీదేవి, హెడ్ కానిస్టేబుల్ , హిదాహిత్ ఆలీ, ధనుంజయ్, ఆఫీసర్స్ మరియు కళాబందం ఇంచార్జి నాగమణి , సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య శ్రీనివాస్, నారయణ, విక్రమ్ రాజు, చిరంజీవి పాల్గొన్నారు.



ఆర్ఎంపి, పీఎంపీ మండల నూతన అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బండారి ఆంజనేయులు ను పడమటి కేశవపురం గ్రామ ప్రజలు, నాయకులు, సామాజిక వేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20ఏండ్లుగా పడమటికేశవపూర్ గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, నిత్యం అందుబాటులో ఉంటున్న బండారి అంజనేయులుకు మండల అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. వారి సేవలు ప్రజలకు ఇంకా ఎంతో అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ సంజీవరెడ్డి, జంగిటి ప్రభాకర్, చల్ల సంతోష్ రెడ్డి ,డాక్టర్ మహాదేవ్, ఎర్రోళ్ల నరసింహయాదవ్ ,ఎర్రోళ్ల రాజు ,వనం సదానందం, నరసింహులు ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్‌లో 'బాలయేసు' ప్రతిభ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని 96మంది విద్యార్థులు అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్ పరీక్ష వ్రాయగా ఈ పరీక్షలో 15మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అన్నారు.ఈ పరీక్షలో ఐ దివిజ విద్యార్థిని లక్షల మంది విద్యార్థుల మధ్య 1926 ఇంటర్నేషనల్ ర్యాంక్ సాధించి లెవెల్ 2 పరీక్షకు అర్హత పొందిందాని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను, లెవెల్ 2కి సెలెక్ట్ అయిన దివిజను అభినందించారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్గొండ టు ఐనవోలు మల్లన్న జాతర

రెండు గ్రూపులుగా రెండు రోజుల
నుండి 100కి. మీ. కాలినడక న పాదయాత్ర

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సమాజంలో ఒక్కొక్కరికి ఒకొక్క లక్ష్యం గమ్యం ఉంటుంది. అది సామాజిక కార్యక్రమాలు కావచ్చు, సంఘ సంస్కరణ వంటి కార్యక్రమం కూడా అయి ఉంటుంది. కొందరికి దైవభక్తి కి సంబంధించిన కార్యక్రమాలు, లక్ష్యాలు ఉంటాయి. ఇందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి హన్మకొండ మండలంలోని అయినవోలు మల్లికార్జున స్వామి జాతరకు రెండు గ్రూపులు పాద యాత్ర గా బయలుదేరాయి.ఉమ్మడి నల్గొండ జిల్లా రామన్నపేట నుండి ఒక గ్రూపు శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు బయలు దేరి ఆదివారం ఉదయము 8 గంటలకు పాలకుర్తి కి చేరు కుంది. ఈ గ్రూపులో కన్నబోయిన శివ, పావురాల సురేష్ , కల్లూరు మత్స్యగిరి ,ఉప్పలపల్లి మత్స్యగిరి, పోల బోయిన అజయ్ మొదలగు 5 గురు సభ్యులు ఉన్నారు. నర్కెట్ పల్లి నుండి బయలు దేరిన రెండవ గ్రూపు శనివారం ఉదయం 9 గంటలకు బయలు దేరినట్లు వారు తెలిపారు. నల్ల మహిపాల్ రెడ్డి నాయకత్వంలో తొమ్మిది మందితో సాగుతన్న గ్రూపు లో దసరి మహేందర్ యాదవ్, దసరి శ్రీశైలం యాదవ్, గొండ్యాల పరమేష్ యాదవ్, గొండ్యాల నాగరాజుయాదవ్, ఇట్టబోయిన మత్స్యగిరి యాదవ్, పులి పలుపుల సురేష్ గౌడ్, ఆవుల శివశంకర్ యాదవ్ మొదలగు వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐలోనిలోని శ్రీ మల్లికార్జున స్వామి దర్శనముకు ప్రతి సంవత్సరం వస్తుంటామని అన్నారు.

ఎంపీ బలరాంనాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ గూడూరు నాయకులు, గూడూరు బ్లాక్ అధ్యక్షులు కత్తి స్వామి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఎంపీకి జాతర కమిటీ బాధ్యులు కారం లక్ష్మయ్య, వాసంభద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. మచ్చెర్ల గ్రామ సివారులో రెండు సంవత్సరాలకోసారి మినీ చింతల గట్టు సమ్మక్క సారక్క జాతరకు మంచి నీటి సౌకర్యం, సోలార్ లైట్స్ ఇప్పించాలని కోరగా మంజూరుకు ఆదేశించారు. మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా, వార్డు మాజీ సభ్యుడు హెచ్ శివ, గోపగాని యాదగిరి, మండల మల్లేష్, వాంకుడోత్ చందు, మహమ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
మహబూబాబాద్
5
సోమవారం జనవరి 13, 2025

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలో ఆదివారం ఉప్పరపల్లి అభ్యుదయ రైతు సహాయ సహకార సంఘం సభ్యుడు అల్లి బీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను రైతు సంఘం వారు పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జోగు డాంగయ్య , సలహాదారులు శాగంటి రాములు, కోశాధికారి బండారు వెంకన్న, కార్యవర్గ సభ్యులు గోనే శ్రీనివాస్, కంచకట్టయ్య,అల్లి రమేష్ లు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనంతో పర్యావరణానికి మేలు

- ప్రభుత్వం విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్
- మరిపెడలో విద్యుత్ వాహనాల షోరూం ప్రారంభం

నవతెలంగాణ -మరిపెడ

విద్యుత్ వాహన కొనుగోలు ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీలో స్టార్ ఏజెన్సీ నిర్వాహకులు షేక్ రహీముద్దీర్ ఏర్పాటు చేసుకున్న విద్యుత్ వాహనాల(ఏడీఎంఎస్) షోరూంను ఆదివారం ప్రభుత్వ విప్ ప్రారంభించి మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ వాహనాల ద్వారా వెలువడే కాలుష్యానికి పర్యవరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు. దీంతో మానవ మనుగడకే ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ చార్జింగ్ వాహనాల వినియోగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వాహనం ద్వారా ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యవరణాన్ని పరిరక్షించుకోవచ్చున్నారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరు విద్యుత్ చార్జింగ్ వాహనాల వాడకం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యువనాయకులు నూకల అభినరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ రాంలాల్, అఫ్జల్, వల్లూరి కృష్ణారెడ్డి, అంబరీష, బోర గంగయ్య బానోతు కృష్ణ, గుగులోతు రవినాయక్, అప్సర్, అజీజ్, యాకూబీ జానీ, కారంపుడి ఉపేందర్, అలువాల ఉపేందర్, నరేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గీతన్నలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న అన్నారు. పెరమళ్ళ జగన్నాథం భవనంలో ఆదివారం సంఘం నాయకులు, వివిధ గౌడ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులతో కలిసి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించి వారు మాట్లాడారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పడం కల్లుగీత కార్మిక సంఘం పోరాట విజయమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. కాటమయ్య కవచం పంపిణీ కొంతమందికి అందించగలిగిందని, గీత కార్మికులు అందరికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్నగౌడ్, బిక్కీ వెంకటేశ్వర్లుగౌడ్, కార్యదర్శులు సమ్మెట, వెంకన్నగౌడ్, అధ్యక్షులు జైరిపోతుల వెంకన్నగౌడ్, గునిగంటి కమలాకర్ గౌడ్, ధూపటి వినయ్‌గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజల రాజేందర్ గౌడ్, కలుగీత కార్మిక సంఘం నాయకులు గునిగంటి మోహన్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, ఉప్పలయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ- మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యలో నాణ్యమైన విద్య అందుతుందని కామన్ ఎంట్రన్ పరీక్షల్లో విద్యార్థులను పరీక్షలకు హాజరయ్యే విధంగా తల్లి దండ్రులు చూడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కామన్ ఎంట్రన్ పరీక్షల వాల్ పోస్టర్‌ను అయన ఆవిష్కరించి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సంక్షేమ హాస్టళ్లకు 40శాతం కామన్ డైట్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రతి హాస్టల్లో మెనూ ప్రకారంగా విద్యార్థులకు అన్ని రకాల వసతులు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, సోషల్ వెల్ఫేర్(బాలుర) గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి : ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్

ఎస్సీ, ఎస్టీ బీసీ జనరల్ గురుకులాల్లో ప్రవేశం కోసం 5వ తరగతి కామన్ ఎంట్రెన్స్ పరీక్షల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని మరిపెడ సోషల్ వెల్ఫేర్(బాలుర) గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీ వరకు సంబంధిత సర్టిఫికెట్లతో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలు, సైనిక్ స్కూల్, ఫైన్ ఆర్ట్స్ స్కూలు, 6వ తరగతి కోసం 2025-2026 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలు ఉన్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1, 23 తేదీలలో పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఆన్లైన్లోఓ అప్లై చేసేవారు కులం, ఆదాయం, ఆధార్ కార్డు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్ జత చేసి ఇవ్వాలన్నారు.




శ్రీ వరదరాజుల స్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ -కురవి

రాజోలులో శ్రీ వరదరాజుల స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, అలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి బండి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణు గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, రామునాయక్, తుకరం నాయక్, లక్ష్మణ్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్,యూత్ అధ్యక్షుడు దడిగల శరత్, సంజీవ రెడ్డి, కుర్మా దామోదర్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు


నవతెలంగాణ -మరిపెడ



సంక్రాంతి సంబరాల్లో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గెలుపొందిన మహిళా విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, ఎస్‌కె అఫ్జల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లబోలు శ్రీకాంత్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ముత్యం రాకేష్, బోరా గంగయ్య, బల్లెం రవి, లక్ష్మిపతి, సాజిత్, పరశు రాములు, అజీజ్, తదితరులు ఉన్నారు.

గిరిజన సంక్షేమ డీడీని కలిసిన హెచ్‌డబ్ల్యూఓ యూనియన్

నవతెలంగాణ-కొత్తగూడ



నూతనంగా బదిలీ పై వచ్చిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గుగులోత్ దేశిరామ్‌నాయక్‌ను ఆదివారం గిరిజన సంక్షేమ హెచ్‌డబ్ల్యూఓ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఈసం స్వామి నేతృత్వంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు బాగ్యమ్మ, సురేష్, నాగరాజు, సురేందర్, సుగుణ పద్మ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో వ్యవసాయ రంగం : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కోటేశ్వరరావు, మండల వెంకన్న, మామిడాల బిక్షపతి, గౌని ఐలయ్య అన్నారు. అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రెండు సంస్థల విలీనం సందర్భంగా మహబూబాబాద్‌లోని బట్టు అంజయ్య భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు సంస్థలు ఈనెల 19న మహబూబా జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయన్నారు. నూతన మార్కెట్ వ్యవసాయ విధానాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు చేతిలో పెట్టడానికి మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా రైతాంగం, ప్రజలు ఉద్యమించాలన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న ప్రభుత్వాలు రైతులు అప్పుల పాలవుతుంటే, ఆత్మహత్యలు జరుగుతుంటే ఎందుకు ఆపలేకపోతున్నారన్నారు. పచ్చటి పంట పొలాల మధ్య ఈథనల్ కంపెనీలతో వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి తీసుకుపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కంపెనీల వల్ల గాలి నీరు కలుషిత మవడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆహార సంక్షోభం ఏర్పడుతుందన్నారు. ప్రజా పోరాటాల మూలంగా నిర్మల్ జిల్లాలో దిలావత్ పూర్ లో నిర్మించే కంపెనీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 కంపెనీలకు పర్మిషన్ ఇచ్చింది అన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా ఏఐకేఎంఎస్ ఉద్యమాలు నిర్మిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలు రద్దు అయ్యేంతవరకు జరిగిన పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన నల్ల చట్టాలు తీవ్ర తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతాంగం కోరుతున్నా అమలు చేసే పరిస్థితి లేదని, అమలు అయ్యేంతవరకు రైతాంగ ఉద్యమాలను తీవ్రం చేయాలని అన్నారు. అడవి హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్‌కుమార్, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గూగులోటు సక్రు, గుజ్జు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



స్ఫూర్తిప్రధాత స్వామీ వివేకానంద

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

యువతకు స్పూర్తి ప్రధాత స్వామీ వివేకానంద అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక వివేకానంద కూడలిలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధరంసోత్ నారాయణ్‌సింగ్ అధ్యక్షతన సిరిపురం వీరన్న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంతన్ రామరాజు పాల్గొని మాట్లాడారు. రామానుజాచార్యుల తర్వాత సనాతన భారతీయ గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండి సాయికిరణ్ నేత, గండ్రాతి మల్లేష్, సురేష్ పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి స్వామి వివేకానంద : మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రపంచ మేధావి స్వామి వివేకానంద అని మున్సిపల్ చైర్మన్ రాంచంద్రయ్య అన్నారు. స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వివేకా నంద162 జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూల మాలేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్, కౌన్సిలర్ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువ కొలను ప్రవీణ్ రాజు, సంఘం మాజీ అధ్యక్షులు వజినేపల్లి అనిల్ కుమార్, కుర్ర శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, గట్టు కమలాకర్, తేరాల సోమన్న, బుద్ధ శేఖర్, కర్ని నాగరాజు, రుద్రదేవ్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మపురంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామంలో సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాట్ అధ్యక్షులు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు తీగల కృషా?రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడ పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను తీసేందుకు దోహదపడుతుందన్నారు .అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడికి మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు .ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ ప్రతినిధులు చంద్రశేఖర్, రవి, కుమార్, వెంకటేష్, రాంబాబు, అజయ్, నరేష్, మహేందర్ ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.





కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు

నవతెలంగాణ-ఇనుగుర్తి

భవన నిర్మాణ కార్మిక రంగం, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బిల్డింగ్ రంగం గ్రామ అధ్యక్షులు దుంపల రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) సమాశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణ రంగంలోని కార్మికుల పెండింగ్ మ్యారేజ్ గిఫ్ట్, మేటర్నరీ, డెత్ క్లైములు పరిష్కరించాలని అన్నారు. అర్హులైన కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలన్నారు. బిల్డింగ్ రంగంలో పనిచేసి 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పింఛన్లు ఇవ్వాలని అన్నారు. మ్యారేజ్ గిఫ్ట్ 50,000కు పెంచాలని, నార్మల్ డెత్‌కు రూ.2లక్షల 50 వేలు ఇవ్వాలని, యాక్సిడెంట్ లో చనిపోయిన కార్మికులకు రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని కోరారు. బిల్డింగ్ రంగం సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించకుండా బిల్డింగ్ రంగం కార్మికులకే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకన్న, పేశెట్టి ఉప్పలయ్య, సుంకరి జెన్నయ, మిట్టపల్లి హరీష్, ఎస్కే అమీర్, వేముల బిక్షపతి, నాగెల్లి మురళి, చొప్పరి రమేష్, కేవీపీఎస్ మండల నాయకులు సోమారపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దన్వి టేస్టీ డిలైట్ రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలో మార్కెట్ రోడ్‌లో మండల రమేష్ ముది రాజ్ శ్రీ ధన్వి టేస్టీ డిలైట్ రెస్టారెంట్ ఏర్పాటు చేసుకున్నారడు. ఆదివారం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై రెస్టారెంట్‌ను ప్రారంభించారు. దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వాణిజ్య వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని, ముదిరాజ్ బిడ్డలకు మెపా అండగా ఉంటుందని అన్నారు. అనంతరం రమేష్‌ముదిరాజ్‌ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లుముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోకముదిరాజ్, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు సింగని మహేష్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గైరబోయిన మహేందర్‌ముదిరాజ్, యాకయ్య పాల్గొన్నారు.

పంథ్యాకు డోర్నకల్ ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ -కురవి(సిరోల్)

సీరోలు మండలం కుమ్మరిబోడు తండాకు చెందిన బానోతు పంథ్యా అనారోగ్యంతో మరణించింది. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్‌నాయక్ పరామర్శించారు. మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కురవి ఆలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, చింతపల్లి గ్రామ అధ్యక్షుడు జెర్రిపోతుల మహేష్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా లక్ష్మతి, బానోత్ సతీష్, భూక్యా చందులాల్ భూక్యా రమేష్, బాణోత్ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.





రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సేవలు అభినందనీయం : సీఐ రవికుమార్

నవతెలంగాణ-గార్ల

రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదేండ్లుగా రోగుల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని గార్ల-బయ్యారం సిఐ బి రవికుమార్ అన్నారు. రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 5వ వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్సు స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీఐ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామం పినిరెటిగూడెంలో ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అంచలంచలుగా ఎదిగి ఢిల్లీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఇప్పటివరకు 691 మందికి, నేటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా క్యాంప్‌లో 25మందికి రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. రక్తదానం చేయడంలో అపోహలను తొలగించుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం సిఐ రవికుమార్, ఎస్సై ఎస్‌కె రియాజ్ పాషాను ఘనంగా సన్మానించి మోమెంటోలు అందజేశారు. ఇప్పటి వరకు 25 సార్లు రక్తదానం చేసిన క్లబ్ సభ్యులు వంగూరి ఉపేందర్‌ను వారు అభినందించారు. సిహెచ్‌సి వైద్య అధికారి హన్మంతరావు, మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలవాల సత్యవతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ ఎంపిసి చైర్మన్ బి నాగేశ్వరరావు, నాయకులు బి హతిరాం, ఎ రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కమిటీ కన్వీనర్ కొండల్‌రావు, కో-కన్వీర్ వి ప్రణయ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాకాల చెరువు నీరును పంది పంపుల వాగులోకి మళ్లించాలి

- సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం



పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పంది పంపుల వాగులకు నీటిని మళ్లించి గ్రావిటీ ద్వారా బయ్యారం, గార్ల మండలాలు గొలుసు కట్టు లింకు గల పెద్ద చెరువులను సస్యశ్యామలం చేయవచ్చని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బయ్యారం ఎగువన ఏజెన్సీ అటవీ ప్రాంతంలో నేల వంచ, ఇతర వాగులు, వంకలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. పాకాల చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పా కాల చెరువుకి నీటిని మళ్లించి సస్యశ్యామలం ఏవిధంగా చేశారో, అదే విధంగా పాకాల చెరువులో నీటిని లిఫ్టు ద్వారా పంది పంపుల వాగులు కలపగలిగితే గార్ల, బయ్యారం చెరువులు కాకతీయులు కల నెరవేరుతుందని అన్నారు. పాకాల చెర్వు నుండి లిఫ్ట్ ద్వారా కొత్తపల్లి, పోలారం, వేలుబల్లి, పుట్టల భూపతి గ్రా మాలు సుమారుగా 12 నుంచి 15 కిలో మీటర్ల దూరంలో పంది పంపుల వాగు లోకి నీటిని విడిల్చి, బయ్యారం మండలంలోని బీరోని మడవ అటవీ ప్రాంతంలో పులి మడుగు ప్రదేశంలో రెండు గుట్టల మధ్యలో ఒక కిలో మీటర్ మేర ఆనకట్ట నిర్మిస్తే రెండు టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం ఉంటుందని తెలిపారు. తద్వారా సుమారుగా 30వేల నుంచి 40 వేల ఎకరాలు రెండు పంట లను పండించుకోవచ్చని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇరిగేషన్ అధికా రులు నీటి లభ్యత తరలింపు విశయాల పై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. తులారం ప్రాజెక్టు ఎత్తు పెంపు కై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను కలిసి చర్చించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య వేల్పుల శ్రీనివాస్, భూక్యా ప్రవీణ్ నాయక్, వీరారెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, తాడబోయిన ప్రభాకర్, రస మల్ల నాగేశ్వరావు, పగడాల శ్రీను, వీరబోయినా సంపత్, ఆవుల లింగయ్య, కత్తు ల మాల్సూర్, మల్లేష్, అశోక్, సదానందం, కిషన్, మండ నాగరాజు, కందుకూరి ప్రదీప్, మధుకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు అభినందనీయం : ఎస్సై

నవతెలంగాణ-గార్ల



సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు మహిళలను ప్రోత్సహిస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ఎస్సై ఎస్ కె.రియాజ్ పాషా అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఆదివారం ఐద్వా, డివైఎఫ్ఐ అధ్వర్యంలో ఉత్సాహభరితంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్సై ప్రారంభించారు. అనంతరం మల్లెల నాగమణి అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ఐద్వా జిల్లా నాయకురాలు అలవాల సత్యవతి, డీవైఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు కందు నూరి శ్రీనివాస్ మాట్లాడారు. న్యాయనిర్ణేతలు పూతకనూరి స్వర్ణ,పుల్ల ఖండం కవితా, మాచర్ల కళ్యాణి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. 25మందికి కన్సోలేషన్ బహుమతులను సిఐ బి రవికుమార్, ఎస్సై రియాజ్ పాషా, బహుమతి దాతలు గంగావత్ లక్ష్మణ్ నాయక్ దంపతులు, చింత ఎల్లయ్య కుటుంబ సభ్యులు అందజేశారు. ఐద్వా మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, ఐద్వా, డివైఎఫ్ ఐ నాయకులు తాళ్లపల్లి రమా, సిహెచ్ మౌనిక,బి.లక్ష్మి,కె.సుజాత, పద్మ, డివైఎఫ్ఐ నాయకులు కె నరేష్, వి ఉపేందర్, వి చందు, సిహెచ్. కొండల్‌రావు, ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు కందునూరి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అర్ధరాత్రి పోలీసుల గస్తీ....

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలో సంక్రాంతి పండుగకు ఊరు వదిలి వేరే గ్రామాలకు వెళ్ళేవారు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ కమలాకర్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... పండుగల సందర్భంగా పెట్రోలింగ్ చేస్తు న్నామని, అర్ధరాత్రి పూట గస్తీ కాస్తున్నామని తెలిపారు. మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. ఊరుకు వెళ్లే ముందు పేపర్, పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పాలన్నారు. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టాలని, సిసి కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో, హాల్లో లైట్ వెలిగేలా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌కు ఓటు వేయాలి

నవతెలంగాణ- ములుగు



జాక్టో ఎమ్మెల్సీ పూల రవీందర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్టియు బాధ్యులు కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ ఇండోర్ ప్లే గ్రౌండ్‌లో ఆదివారం ఎస్టియు ములుగు మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, లెక్చరర్‌లను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, ములుగు మండల శాఖ అధ్యక్షులు మహ్మద్ హమీద్, ఉపాధ్యక్షులు పాడియ రవి, వాజేడు మండల అసోసియేట్ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నవతెలంగాణ- ములుగు

స్వామి వివేకానంద జయంతిని ఆదివారం జిల్లా యువజన క్రీడాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్షేమ భవన్‌లో సమావేశ గదిలో నిర్వహించిన వేడుకల్లో వివేకానంద చిత్రపటానికి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి పూలమాల వేసి నివాళులర్పించారు. వివేకానంద జయంతిని అంతర్జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరమని అన్నారు. వివేకానందుడి ఆలోచనలు, ఆదర్శాలు నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు.అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



వివాకానంద స్ఫూర్తితో సన్మార్గంలో నడవాలి : రఘు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

యువత వివేకానంద సూర్తితో సన్మార్గంలో నడవాలని జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి రఘు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన ఉత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. అనంతరం డివైఎస్ఓ మాట్లాడారు. ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్ర చారీ, తైక్వాండో అసోసియేషన్ దిలీప్, శ్రీకాంత్, వాలీబాల్ కృష్ణ, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం ఆన్కరి ప్రభాకర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి అధికారులు, నాయకులు, యువకులు నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద భారతావనికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. సీఐ రామచంద్రరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలే యువతరానికి ప్రేరణ నిస్తాయని అన్నారు. ఎస్ఐ పవన్‌కుమార్, మాజీ ఎంపీపీ రాణిబాయ్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్లు వామన్ రావు, పోత వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కోట రాజబాపు, జాడి గట్టయ్య, పోత రమేష్, మెరుగు లక్ష్మణ్ కన్నెబోయిన ఐలయ్య యాదవ్ కే ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ పాల్గొని మాట్లాడారు. వివేకానంద యువతకు స్ఫూర్తి అన్నారు. వరుణ్, నితిన్, భరత్, జహీర్, నిర్మల్, వంశి,అరుణ్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాల : మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా చిట్యాల మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ పాల్గొని వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, గుండ సురేష్, వల్లలా ప్రవీణ్,గురపు రవీందర్,శ్రీహరి, గజనాల రవీందర్, సాద సదానందం,పిట్టల నాగరాజు, లటికే స్వామి, కిషోర్, బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఏరియా ఆసుపత్రిలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సేవాభారతి ములుగు, లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు, నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా, సేవాభారతి ములుగు, నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం నిర్వహణ ప్రముఖులు పోషన్న (ఉపాధ్యా యులు)మాట్లాడుతూ... తలసేమియా వ్యాధి బాధితుల కోసం, అత్యవసర పరిస్థితి లో రక్తం అవసరానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేయ వచ్చు అన్నారు. ప్రముఖులు చల్లగురుగుల రాజువర్ధన్, కొత్తపల్లి పోషన్న, లైన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ప్రెసిడెంట్ లయన్ మేరుగు రమేష్, సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ట్రెజరర్ లయన్ సానికొమ్ము రవీందర్‌రెడ్డి గంద్రత్ జయాకర్,పెన్డెం బిక్షపతి, అలుగోజు కోటి లింగాచారీ, రాయం చు నాగరాజు, నెహ్రూ యువ కేంద్రం ప్రముఖులు దేవీలాల్, సేవికా సమితి ప్రముఖులు వంకుడోతు జ్యోతి పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం మీనాజీపేట్‌లో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు పక్కల సదవలి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు, గంట దేవేందర్ రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి, నాయకులు మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల నాయకులు రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మార్గదర్శకాలు వస్తేనే భరోసాపై స్పష్టత !

రైతు భరోసాకు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ప్రచారం
తమకు సమాచారం లేదంటున్న వ్యవసాయ శాఖ
సాగు భూములకే ఇస్తామంటున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు జారీ అయి తేనే రైతు భరోసాపై స్పష్టత రావడంతోపాటు క్షేత్ర స్థాయిలో వివిధ రకాల ప్రచారానికి తెరపడు తుందనే అభిప్రాయం వ్యక్త మవుతోంది. గత యాసంగి సీజన్‌లో పాత పద్ధతి లోనే రైతు భరో సాను అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం సీజన్లో ఎలాంటి సాయం అందించలేదు. ప్రస్తుత యాసంగి సీజన్ కు రైతు భరోసాను అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం గత నిబంధన లను సవరించనున్నట్లు స్పష్టం చేసింది. క్షేత్రస్థా యిలో మాత్రం రైతు భరోసా కోసం మరోసారి దర ఖాస్తు చేసుకోవాలనే ప్రచారం జోరుగా జరుగు తోంది. ఒక వేళ రైతుల నుంచి మరోసారి దరఖాస్తులు స్వీకరిస్తే, వాటి పరిశీలన, ఇతర చర్యలకు సమయం వ థా అవుతుందనే వాదన వినిపిస్తోంది.

తగ్గనున్న లబ్దిదారుల సంఖ్య..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం అమలులో ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు విమర్శిస్తు న్నారు. లే అవుట్ కు సిద్ధం చేసిన స్థలాలు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, కొండలు, గుట్టలు, మైనింగ్ కు కేటాయించి భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పరిశ్రమలు, ప్రభుత్వ అభివ ద్ధి కార్యక్ర మాల కోసం కొనుగోలు చేసిన భూములకు రైతు బంధు వర్తింపచేశారని ఆరోపిస్తున్నారు. ఈ కార ణంగా కోట్లాది రూపాయలు పక్కదారి పట్టాయని అంటున్నారు.

మల్హర్‌రావు మండలంలో 8,664మంది రైతులకు రూ.9.49.75.265 కోట్ల నిధులను రైతు బంధు కింద మంజూరు చేశారు. అప్పట్లో ఒక్కో సీజన్లో ఎకరానికి రూ.5వేల చొప్పున పెట్టుబడి సా యం విడుదల చేసేవారు. అయితే పెట్టుబడి సా యాన్ని ఒక సీజనకు ఎకరానికి రూ.6 వేలకు పెంచి సాగులో ఉన్న భూములకే ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడి సాయం పెరి గినా సాగుకు యోగ్యమైన, సాగులో ఉన్న భూ ములకే రైతు భరోసా అందించడం ద్వారా లబ్ధిదా రుల సంఖ్యతో పాటు నిధుల పరిమాణం తగ్గే అవకాశం ఉంది.

ఆదేశాలు రాలేదు



రైతుభరోసా అమలుపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావాల్సి ఉంది. కొత్తగా దరఖాస్తులు స్వీకరించాలనే ఆదేశాలు ఇంకా అందలేదు. గతంలో సేకరించిన వివరాలు ఉన్నాయి. అందులో సాగుకు యోగ్యమైన భూములు ఎన్ని ఉన్నాయో పంటల నమోదు ద్వారా తెలుస్తుంది. వివరాలు ఎలా ఉన్నా ప్రభుత్వం గైడెన్స్ ఇవ్వాల్సిందే.

- శ్రీజ, మండల వ్యవసాయాధికారి

షరతులు లేకుండా ఇవ్వాలి..



గతంలో ప్రతి సీజన్లో ఎకరానికి రూ.5వేల చొప్పున పెట్టు బడి సాయం అందించారు. ఫలితంగా సాగు విస్తీర?ం పెరిగింది. పెట్టుబడి సాయం కారణంగా రైతులకు ప్రోత్సాహం అందింది. ఇప్పుడు నిబంధనలను సవరించడం పేరుతో కాలయాపన చేయడం తగదు. ఎలాంటి షరతులు లేకుం డా రైతు భరోసా అందించాలి.

- అక్కల బాపు యాదవ్,

యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

రైతులను మోసం చేస్తున్నారు



తాము అధికారంలోకి రాగానే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ.7,500 చొప్పున ఒక్కో సీజన్లో అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు పాత పద్ధతిలోనైనా రైతులందరికీ అందించి ఉంటే బాగుండేది. రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేయడం సరికాదు. పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవాలి.

- గొనె శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసి



విజేతలకు అభినందనలు

నవతెలంగాణ-మహదేవపూర్

సంక్రాంతి సంబరాల్లో భాగంగా తిమ్మాపూర్‌లో ఆదివారం ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ జరిగింది. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ కరీంనగర్ టీమ్స్ పాల్గొని బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా బొమ్మపూర్ క్రీడాకారులకు మాజీ సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్ రెడ్డి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

నవతెలంగాణ-మహదేవపూర్

ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. మహదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం కుడిచి శ్రీనివాస్ పటేల్ సైకిల్ యాత్రకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండలశాఖ అపూర్వ స్వాగతం పలికింది. అనంతరం డిమాండ్ల కూడిన వినతిపత్రం దేవుళ్ళకు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయ్యప్ప దీక్షలో సైకిల్‌పై కాళేశ్వరం వెళుతూ మహదేవపూర్‌లో కాసేపు ఆగారు. కరీంనగర్ జిల్లాలోని చింతకుంట గ్రామానికి చెందిన కుడిచి శ్రీనివాస్ గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని 14 సంవత్సరాలు సైకిల్ పై శబరి యాత్ర నిర్వహించారు. కరీంనగర్ నుండి శబరి శబరి నుండి కాశీ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టఫ్ రాష్ట్ర నాయకులు అయూబోద్దీన్,మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ, ఉద్యమకారులు అక్రమ్ ఖాన్,ఆన్కారి ప్రభాకర్,జాగ తి మహేష్, కడార్ల రాజబాపు, గట్టయ్య, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



సందర్శకులకు సౌకర్యాలు కల్పించాలి

కాకతీయ యూనివర్సిటీ ఆదివాసి ప్రొఫెసర్ ఈసం నారాయణ

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరుగు మేడారం మినీ జాతరకు వనదేవతల దర్శనానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ ఆదివాసి ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ బృందం, స కుటుంబ సమేతంగా మేడారం వనదేవతలను దర్శించుకుని, పరిసరాలను పరిశీలించారు.ఇప్పటికే మినీ మేడారం జాతరకు సందర్శకుల తాకిడి పెరిగింది అన్నారు. జాతరలో తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం, జంపన్న వాగుపై మహిళలు దుస్తులు మార్చుకునే గదులు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ అధికారుల కోసం జాతరలో ఎలాంటి విడిది ప్రదేశాలు నిర్మిస్తున్నారో, దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి జాతరకు వచ్చు ఆదివాసీల కోసం ప్రత్యేకంగా గెస్ట్ హౌస్‌లను నిర్మించాలన్నారు. తాడ్వాయి నుండి మేడారానికి, పస్రా నుండి తాడ్వాయికి, పస్రా నుండి మేడారానికి ఫోర్ లైన్స్ రోడ్డు నిర్మించి మధ్యలో డివైడర్స్ ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మేడారం మినీ జాతరకు సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాగా ఆయన మొదట మేడారంలోని వనదేవతలను కుటుంబ సభ్యులు బంధుమిత్రుల తో కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆలయద సాంప్రదాయాల ప్రకారం ఘనంగా ఆహ్వానించారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు.

అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వొద్దు

కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వొద్దని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కాటారం మం డలంలోని గంగారం క్రాస్ రోడ్డు వద్ద శనివారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో నాకాబంది నిర్వహించారు. డీఎస్పీ ఆధ్వర్యంలో సివిల్, టీజీఎస్పీ పోలీస్ సిబ్బంది గ్రామాన్ని చుట్టుముట్టి ఇంటింటా సోదాలు నిర్వహించారు. అనుమానితులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 18 ద్విచక్ర వాహనాలు, 12 ఆటోలను సీజ్ చేశా రు. గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడి భవిష్య తను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి రవాణా, విక్రయం, సేవించడం నేరమని చెప్పారు. గుడుంబా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పేర్కొన్నారు. గంజాయి, గుడుంబా సమాచారం ఉంటే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జున రావు, కాటారం. మహాము త్తారం, కొయ్యూరు ఎస్సైలు అభినవ్, మహేందర్ కుమార్, నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ చంద్రకర్ హత్యను ఖండించాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఐజేయూ జిల్లా కోశాధికారి

నవతెలంగాణ-మల్హర్‌రావు



చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్‌కి చెందిన ఎన్‌డిటీవీ జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ హత్యను అందరూ ఖండించాలని భారత యువజన సమాఖ్య (యువైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్, టీయూడబ్ల్యూజె (ఐజేయు) భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. దీంట్లో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని పేర్కొన్నారు. రూ. 120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి నందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని, ఇందులో కుటుంబ సభ్యుల ప్రమే యం ఏమి లేదని అన్నారు. సదరు కాంట్రాక్టర్ అక్కడి బిజెపి ప్రభు త్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించి నందుకు గతంలో కల్బురి , గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసువులు బాసారని అన్నారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠిన చట్టం తీసుకురావాలని కోరారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుం బానికి రూ.5 కోట్ల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు.

స.హ చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

కాటారం తహసీల్దార్ నాగరాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



యునైటెడ్ ఫోరమ్ పర్ (ఆర్టీఐ) సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు క షి చేయాలని కాటారం తహసీల్దార్ నాగరాజు పిలుపునిచ్చారు.శనివారం తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్టు ఆయన చెప్పారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్‌యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్ గౌడ్,ఆర్టీఐ సభ్యుడు రాజసమ్మయ్య,,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ- ములుగు



పార్టీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలనీ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. ములుగు బీసీ భవన్ కార్యాలయంలో ఆదివారం బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ , జోనల్ కమిటీ సమావేశంలో రవీందర్ మాట్లాడారు. ములుగు,వెంకటాపూర్, గోవిందరా వుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, మండలాలలో పార్టీ నాయ కులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు కార్మికులు, కర్షకులు,పేదల కోసం, విద్యార్థులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, మధ్యాహ్న భోజన వంట కార్మికుల,ఆశ, అంగన్వాడీ, తదితర వర్గాల కోసం పోరాటాలు చేస్తున్న సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నికల్లో పోటీ చేస్తేనే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ముత్యాల రాజు, బండి నర్సయ్య, వడి సారయ్య, బండారి శ్రీనివాస్,యండి.,నాసర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజధ్ పాష, ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు కొక్కుల రాజేందర్, తనుగుల రాజు, దాసరి సరోజన, దానం బిక్షపతి,మొలుగూరి రాంబాబు, రొంటాల రమేష్,తోట సంపత్,గుర్రం రమేష్,కొండ కుమార్,బోడ రఘు, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

మెపా జిల్లా కార్యాలయంలో వివేకానంద జయంతి

నవతెలంగాణ -ములుగు

మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపెషినల్స్ అసోసియేషన్) ములుగు జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో ఆదివారం జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి) వేడుకలు ఘనంగా నిర్వహించారు.మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఎర్ల వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, చోప్పరి రాజేందర్ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, అరవింద్, రఘు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకు ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారం

నవతెలంగాణ - ములుగు



వరంగల్ శివనగర్ శ్రీరామాలయ కళ్యాణ మండపంలో ఆదివారం స్వామీ వివేకానంద జన్మ దినం, జాతీయ యువజన దినోత్సవం సంద ర్భంగా ఆదిగురు భారత సంఘం అధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాణి రుద్రమదేవి ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారం-2025 అందజేశారు. ములుగు పట్టణానికి చెందిన చల్లగు రుగుల మల్లయ్యకు పురస్కారం లభించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దేశవాళీ విత్తనాలతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 20 మంది రైతులను గుర్తించి ప్రశంసాపత్రం అందజేసి జ్ఞాపికతో సన్మానించారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటానికి తరలి రావాలి

కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ గోల్కొండ బుచ్చయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాద్ నగరంలో తలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి మాదిగలు తరలిరావాలని కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ గొల్కొండ బుచ్చయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి వెయ్యి గొంతులు... లక్ష డప్పుల ప్రచార రథయాత్ర బస్టాండ్ ప్రాంతానికి చేరుకుంది. మాదిగలంతా కలిసి ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా బస్టాండ్ వరకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' మాదిగల మహా సంస్కృతిక ప్రదర్శనను విజయంతం చేయాలని అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షుడు రేలా కుమార్, గద్దర్ యాకయ్య రాగుల శంకర్, మోతె రమేష్, మందతపెల్లి నవీన్, మడిపల్లి శ్యామ్, వావిలాల స్వామి, శంకర్, సాంబశివరావు, పడిదల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ : ఎస్సై కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని దేవుని గుట్ట గుత్తి కోయ గిరిజనులకు ఆదివారం ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ ఏ కమలాకర్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మా ట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం నేరమని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెం లోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమా చారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, వారికి తగిన పారితోషకం అందిస్తామని తెలిపారు.

శివ కుమార్‌కు గోవింద్‌నాయక్ ఘన నివాళి

నవతెలంగాణ - ములుగు



మండలంలోని మదనపల్లి గ్రామానికి చెందిన భుక్య శివ కుమార్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పోరిక గోవిందనాయక్ మదనపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి శివకుమార్ భౌతికాయాన్ని పూలమాల వేసి నివాళి అర్పించారు. అనం తరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ బాబూరావు, భూక్య శ్రావణ్ కుమార్, రేవంత్ తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో 2004-2005 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాత జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గెట్టుగెదర్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 20 సంవత్సరాల క్రితం తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పాత అనుభవాలను, జ్ఞాపకాలను ఒక్కొరినొక్కరు నెమరు వేసుకున్నారు. అలనాటి గురువులైన కృష్ణమాచార్యులు, మధుసూదన్, శ్రీనివాస్, ఏకాంబరం, సత్యనారాయణలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వరంగల్
సోమవారం జనవరి 13, 2025

అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం



నవతెలంగాణ-చెన్నారావుపేట

విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ నర్సంపేట ప్రఖండ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీ అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట నగర బౌద్ధిక్ ప్రముఖ్ యాదండ్ల రాజు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చెల్లేటి జగదీశ్వర్, ఉపాధ్యక్షులు మాడుగుల రవీందర్ శర్మ, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, సహ కార్యదర్శులు రాజేందర్, ఐలయ్య, నరేందర్, బజరంగ్ దళ్ సంయోజక్ మెరుగు శోభన్ కుమార్, సురక్ష ప్రముఖ్ చరణ్ సురక్ష సాహ ప్రముఖ్ సాయి, బలోపాసన ప్రముఖ్ ప్రేమ్‌చంద్, రాజు, మహేందర్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దేవేందర్, రాకేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శారీరక, మానసిక ఆరోగ్యం కోసమే క్రీడలు

ఎస్సై బి ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

శారీరక, మానసిక ఆరోగ్యం కోసం క్రీడలు దోహదం చేస్తాయని ఎస్సై బి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని చింతనెక్కొండలో క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను వీక్షించడానికి ఎస్సై ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేటి యువత మత్తు పానీయాలకు డ్రగ్స్‌కు తదితర చెడు అలవాట్లకు పోకుండా మంచి సన్మార్గం నడవాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బాగంగా టోర్నమెంట్ నిర్వాహకులు బొల్లం రాకేష్,వేణు గోపాల్ చారి లను ఎస్సై అభినందించారు.

హోలీయ దాసరి మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కొడకండ్ల

హోలియా దాసరి సంక్షేమ సంఘం నూతన మండల కార్యవర్గం ఆదివారం హోలియా దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తండం జహంగీర్ అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా తేలకపల్లి వెంకన్న ఉపాధ్యక్షులుగా పులి ప్రధాన కార్యదర్శిగా తీరుపల్లి రమేష్ కోశాధికారిగా పులి వెంకన్న సలహాదారులుగా యాదగిరి ఎల్లయ్య తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయన్మాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు నెక్కొండలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నెక్కొండ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేసి ప్రియాంకగాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అన్వర్, బొడ్డుపల్లి యాదగిరి, చెన్నరెడ్డి, ఉప్పుల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కొమ్ము కార్తిక్, కోర లక్ష్మణ్, వీరన్న, మలోత్ సూర్య, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

భోగి, మకర సంక్రాంతి ఆనందంగా జరుపుకోవా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లా ప్రజలను కోరారు.భోగభాగ్యాలతో సిరి సంపద లతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండా లని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని సంక్రాంతి సందర్భంగా జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతిని ధులు, అధికారులు ప్రజలందరికీ కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు.



జాతర బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లను ఆదివారం పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు ఎస్సై కొంక అశోక్ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆలయ అర్చకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల కోసం క్యూ లైన్ లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును కట్టుదిట్టంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీస్ అధికారుల వెంట అర్చకులు తూపురాని శ్రీనివాసాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్‌గా కమ్మగోని ప్రభాకర్‌గౌడ్

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రభుత్వం పాలక మండలని నియమించింది దేవస్థానం చైర్మన్ గా వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ను చైర్మన్ గా నియమించడంతో పాటు వర్ధన్నపేట మండలానికి చెందిన ఐదుగురు డైరెక్టర్ల కు కమిటీలో అవకాశం లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో పాలక మండలి ఏర్పాటు చేశారు.చైర్మన్ గా కమ్మ గోని ప్రభాకర్ గౌడ్, కమిటీ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు కు దేవదాయశాఖ మంత్రి సురేఖ, ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ , ధర్మకర్తలు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, మండల వర్ధన్నపేట కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి బాను, జిల్లా నాయకులు శ్రీపాద సతీష్ పోషాల వెంకన్న ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను బెదిరించడం సరికాదు-టిపిటిఎఫ్

నవ తెలంగాణ కొత్తగూడ

సమాన పనికి సమాన వేతనమనే సహజ న్యాయాన్ని అమలు చేయాలని 25 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించకుండా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని టీపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుమల్లెల సాంబయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అప్పుడే మరచిపోతే ఎలా అని ప్రశ్నించారు. టీ తాగే అంత సమయంలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలన్నారు. మండల విద్య వనరుల కేంద్రంలో జిల్లా శాఖ ముద్రించిన నూతన క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాదికారి గుమ్మడి లక్ష్మి నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల. రమేష్ ,మేడ. నరసింహారావు మరియు కమిటీ సభ్యులు యాదగిరి, సూర్యనారాయణ, భరత్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా స్వామి వివేకానంద జయంతి

హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

నవతెలంగాణ- చెన్నారావుపేట

యువతరానికి మార్గదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తత్వవేత్త స్వామి వివేకానందుడి జయంతి వేడుకలను చెన్నారావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమాన్ని చెన్నారావుపేటలో పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు ఘనంగా నిర్వహించాయి. "హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లోని 'స్వామి వివేకానందుడి' విగ్రహాన్ని పూలతో అలంకరించి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయగా స్వామీజీ, అభిమానులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తూటి శ్రీనివాస్, కోశాధికారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వరగంటి సంతోష్, కార్యదర్శులు ననుమాస కర్ణాకర్, సంకటి రాజేంద్రప్రసాద్, దొంతి సంతోష్, తాళ్ల పెల్లి రమేష్, బోనగాల శ్రీనివాస్, గుర్రం నరేందర్, పెండెం భాస్కర్, బైరి తిరుపతిరెడ్డి, కందుల స్వామి పాల్గొన్నారు.

పర్వతగిరి : స్వామి వివేకానంద ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆదివారం శ్రీ రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు చిదిరాల వేణుగోపాల్ అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆయన సేవలు గుర్తుచేసుకుంటూ స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, వేణుగోపాల్, వివేకానంద, మాదుగుల రాజు, గూడెల్లి రంజిత్, యాకాంబరం, శ్రీనివాస్ చారి, ఎస్ మల్లికార్జున, సాయిగుప్తా, అనిల్, వివేకానంద సాయి, శ్రీరామ్ పాల్గొన్నారు.

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో...

భారత దేశాన్ని జాగతం చేసిన మహనీయుడు స్వామి స్వామి వివేకానంద అని వివేకానంద సేవా సమితి నిర్వాహకులు కొనియాడారు. మండలంలోని అన్నారం షరీఫ్‌లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు చేబెల్లి మహేందర్ యాదవ్ మాట్లాడారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు చద్దర్లు మరియు పండ్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెండ్యాల దయాకర్, ఉపాధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్ కుమార్, బత్తిని జలెందర్, మోటపోతుల సాయిరామ్, బుర్ర సంతోష్, కనుకుంట్ల రాజమహేందర్, ఆర్. దామోదరా చారి, నాగేల్లి దర్గయ్య, జి. ప్రేమిచంద్ తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ : స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఆదివారం కేయు జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండలం శంబునిపేట క్రాస్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్‌తో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు వివేకానంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జ్యోతిరావు పూలే వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఎండి సలీం, యాడాల జగపతి, భాస్కర్, సదానందం, వలి, గంగరాజు, రవి పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోనిఇల్లంద వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివివేకానంద 162వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా హాజరై వివేకానంద విగ్రహాని క్షీరాభిషేకం చేసి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి,మాజీ సర్పంచ్‌లు రాయపురపు కుమారస్వామి, తూళ్ల కుమారస్వామి, పోశాల వెంకన్న, నకరకంటి రవీందర్, నాంపెల్లి శ్రీనివాస్, సాయిలు, నాంపల్లి యాకయ్య పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు వేల్పుల అఖిల్‌యాదవ్ నేతత్వంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సంగెం మండలం సొసైటీ ఛైర్మెన్ వేల్పుల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య తిమ్మాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దబ్బేట సారంగపాణి, మాజీ సర్పంచ్ మాధినేని రాంరెడ్డి, గ్రామ మాజీ వార్డు మెంబెర్లు చిన్నపాక రాములు, యూత్ కార్యదర్శి ఉడుత అనిల్ యాదవ్, పరికి దీపక్, ఇటికాల అనిల్, వర్కల ప్రదీప్, శ్రీకాంత్, రాంప్రసాద్, ప్రసాద్, రవితేజ, మణికంఠ, ఓంకార్, కోడూరి రాజు, తోట వీరయ్య పాల్గొన్నారు.

గంగపుత్రులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి

గంగపుత్ర డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

గంగపుత్రులు ఐకమత్యంగా ఉంటూ సామా జికంగా, ఆర్థికంగా, రాజకీయంగా హక్కులు సాదించుకోవాలని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, వరంగల్ జిల్లా బెస్త సంక్షేమ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తుంగతుర్తి సనత్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ బెస్త (గంగపుత్ర) సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఓ గార్డెన్ లో జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక కులాలు బీసీ (ఏ)రిజర్వేషన్ పొందేందుకు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ఇందుకు గంగపుత్రులు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సైతం త్వరలో సమీపిస్తున్నాయని, ఇందుకు జిల్లాలో ఉన్న సంఘాలు ఎన్నికలు పూర్తి చేస్తుకోవాలన్నారు. గంగపుత్రులు తమ కులవృత్తి మరువకుండా వృత్తిని కొనసాగించాలన్నారు. అనంతరం సంఘం పెద్దలకు పూలగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడబోయిన శివరత్నం, ఏఎం సుధాకర్, డోలి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, డైరీ కన్వీనర్ గోపు సుధాకర్, తులసి కళ్యాణి, పాక శ్రీనివాస్, సింగరం చంద్రయ్య దామెర శ్యామ్, ట్రస్ట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గోపు సంజీవ్, సాగర్, మైస శ్యామ్, విజయ్, ప్రకాష్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణతో దళితులకు సమన్యాయం

నవతెలంగాణ-నెక్కొండ

ఎస్సీ వర్గీకరణతో దళితులందరికీ సమన్యాయం జరుగనుందని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ అన్నారు. ఆదివారం నెక్కొండ, దీక్షకుంట్లలో డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డప్పు కళాకారుల డివిజన్ అధ్యక్షులు అబ్బదాసి యాకన్న మాదిగ వ్యవహరించగా మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ మాట్లాడారు. ఈ నెల 17న వరంగల్ రైల్వేస్టేషన్ ముందు డప్పుల మహా ప్రజా ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద యకొష్ణమాదిగ రాకను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు మునిగే యాకయ్య, డప్పు కళాకారుల డివిజన్ ప్రతినిధి కొమ్ము కార్తీక్ మాదిగ, జంజాల యాకయ్య, వెంకటాద్రి చెరుకు, మనుబోతుల శ్రీశైలం, మనుబోతుల యాకోబు స్వామి, మల్లయ్య, కందిక స్వామి, రామచందర్, కొల్మనూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్షల డప్పులు, వెయ్యిల గొంతులు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం కోసం పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో ఆదివారం సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు కేతపాక రాజు, జిల్లా కళాకారుల ఇన్చార్జి బరిగెల బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించింది బడుగు బలహీన వర్గాల కోసమని, రాజ్యాంగ ఫలాలు జనాభా ప్రాతిపదికన దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి సమానంగా అందించాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఎస్సీ సామాజిక వర్గంలో ముఖ్యంగా మాదిగ జాతికి రాజ్యాంగ ఫలాలను పొందే విషయంలో అన్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య, మాజీ ఎంపీటీసీ దెబ్బట యాలాద్రి, బిజెపి ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ బొట్ల మధు, పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నరుకుడు రవీందర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, కల్లెడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిన్నపాక శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, దండంపెళ్లి సైదులు పాల్గొన్నారు.



కార్మిక భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ కాశీబుగ్గ



ఆజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చివేసిన వారిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కాశిబుగ్గలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో న్యూ డెమోక్రసీ నాయకుడు గంగుల దయాకర్ అధ్యక్షతన సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ కార్మిక భవనాన్ని కూల్చిన వస్త్ర వ్యాపారి ఓం నమశ్శివాయ తో పాటు ఇతర బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో ఎంసిపిఐ (యు), తెలంగాణ ప్రజా ఫ్రంట్, సిపిఐ, ఆజంజాహి మిల్లు కార్మిక యూనియన్, న్యూడెమోక్రసీ, కాశిబుగ్గ జేఏసీ, లిబరేషన్ పార్టీ, పౌర హక్కుల సంఘం, విరసం ప్రతినిధులు నర్ర ప్రతాప్, జనగం కుమారస్వామి, బుస్సా రవి, ఇనుముల శ్రీనివాస్, ఆరెల్లి కష్ణ, నున్న అప్పారావు, డాక్టర్ కొనతం కష్ణ, అక్కెనపల్లి యాదగిరి,ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



'విజ్ఞాన భారతి'లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భోగిపళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, రిజ్వానా, అనూష, రత్నం, తదితరులు పాల్గొన్నారు.



వివేకానదుని స్ఫూర్తితో ముందుకు సాగాలి

ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగుదామని బీజేపీ రాష్ట్రనాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర్ల విష్ణు, యూత్ నాయకులు కొలనుపాక శరత్ కుమార్, సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు మండలంలోని శివునిపల్లిలో ఏబీవీపి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ ఉమేష్ వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.

పాలకుర్తి : వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి సూచించారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ త కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశాన్ని జాగతం చేయడం గర్వకారణం అన్నారు. 1984లో భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,జిల్లా బీజేవైఎం కార్యదర్శి రానా ప్రతాప్, బాధవత్ భాస్కర్, కన్నె సోమసత్తి, రాజు నాయకులు పాల్గొన్నారు.

లింగాల గణపురం : యువతకు స్ఫూర్తి దేశ ఖ్యాతిని ,కీర్తిని పెంచిన మహనీయుడు స్వామి వివేకానందాన్ని హెల్పింగ్ హాండ్స్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత అయన ఆశయాలు సాధనకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త ,పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక కన్వీనర్ చెన్నూరి మల్లేశం, విడిసి అధ్యక్షుడు వంగ మురళి, పాల ఉత్పత్తి దారుల సంఘం ఛైర్మన్ మేడ తిరుమలయ్య , పూర్వ విద్యార్థులు ఎడ్ల రాజు ,బగుమహర్షి ,వీరయ్య, వీరన్న, కుమార్ స్వామి, నాగరాజు, కార్తీక్ , మేడ శ్రీనివాస్, ఉప్పలయ్య , రమేష్, సత్యనారాయణ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : యువతకు స్ఫూర్తి ప్రదాత మార్గదర్శి భారతదేశ ఔన్న త్యాన్ని ప్రపంచానికి చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానందుడని మహబూబ్ నగర్ పార్లమెంట్ ప్రభారీ కె వి ఎల్ ఎన్ రెడ్డి అన్నారు. ఆదివారం నర్మెట్ట మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు బొల్లం అవినాష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించడం జరిగించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ ప్రభారీ కె వి ఎల్ ఎన్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి ధరవాత్ రాజు నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రంగు మురళి, మండల కన్వీనర్ సోక్కం అనిల్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మండల ఉపాధ్యక్షులు సిద్దులు,సీనియర్ నాయకులు బండి శ్రీను, పోలు రాజు,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు శేఖర్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రంజిత్,బూత్ అధ్యక్షులు శివ, శ్రీనివాస్,మహేష్, రాజు, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-లింగాల గణపురం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యా ర్థులు ఆత్మీయ సమ్మేళనని నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు విద్యాబుద్ధులు బోధించిన గురువులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోతన కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల పోతన జూనియర్ కళాశాలలో 2007- 2009 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ మేలనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి మోహినుద్దీన్ తో పాటు విద్యా బోధన చేసిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కళాశాల అభివద్ధిలో పూర్వ విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక పోతన జూనియర్ కళాశాల ప్రాంగణం సందడిగా మారింది.

8

నవతెలంగాణ

జయశంకర్

భూపాలపల్లి-ములుగు

సోమవారం జనవరి 13, 2025

మృతిని కుటుంబానికి సామాగ్రి విరాళం

నవతెలంగాణ-కొత్తగూడ

మండలం లోని ముష్మి గ్రామానికి చెందిన గట్టి విజయ్ కుమార్ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం కుంజ కూసుమాంజలి - సూర్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బానోత్ దేవేందర్ నాయక్ అధ్వర్యంలో 50 కేజీల బియ్యం, వంట సామాగ్రిని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లికాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ యూత్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్, గ్రామా కమిటీ యూత్ అధ్యక్షులు కల్తీ ప్రశాంత్ ,కల్తీ సంపత్ రావు ,కల్తీ శోభన్ బాబు , మరియు యన్ యస్ యు ఐ అధ్యక్షులు బాణోత్ వినోద్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.





పూర్వ విద్యార్థుల 'అ'పూర్వ కలయిక

నవతెలంగాణ-పెద్దవంగర

పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తరువాత ఒకరినొకరు కలుసుకున్న అపూర్వ కలయిక కు ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల వేదిక అయ్యింది. 2004-05లో పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో స్థిరపడ్డారు. పూర్వ విద్యార్థులందరూ చదువులమ్మ ఒడికి మళ్లీ చేరుకొని గత స్మృతులను గుర్తుచేసు కుంటూ ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోవిందరావు, కరుణ, గీత, విజయలక్ష్మి, లక్ష్మయ్య, శశిధర్‌ను మెమెుంటోతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు చిలుక సంపత్, చిలుక మధు, కూకట్ల యాకన్న, రాయారపు రాజు, తులసి రాము, రాంపాక ఐలయ్య, సనికినేని రాజు, సంతోష్, శ్యామ్, రవి, సతీష్, మురళి, ముద్దరబోయిన రాము, ముత్యాల సురేష్, సునీత, స్వప్న, రమ, శిరీష, కళావతి, హేమ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల అపూర్వ కలయికను సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని అభ్యుదయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరవగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కొత్త జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాసికంటి శ్రీనివాస్ కోటేశ్వరరావు అనురాధ తదితరులను సత్కరించారు. ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు సమాజంలో మంచి గుర్తింపు కలిగేలా నడుచుకుంటామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులుహరీష్ ముఖేష్ యాకన్న అశ్విని స్వప్న అంజలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నెల్లికుదురు

2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆ బ్యాచ్ పూర విద్యార్థులు మద్ది వినోద్ సంధ్య సింధు అనూష తెలిపారు. ఆదివారం మండలం లోని పార్వతమ్మ గూడెం వద్ద ఉన్న ఎం కె ఆర్ ఫంక్షన్ హాల్ లో గీతాంజలి పాఠశాల చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్ది వెంకటేశ్వర్ల పటేల్ కు ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళలు అని రంగాల్లో రాణించాలి అని సిబిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ ముందు ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వ హించారు. సుమారు 100 మంది విద్యార్థినీలు మహిళలు పాల్గొని సృజనాత్మకవేలిక తీసేవిధంగా సంక్రాంతి ముగ్గులు పోటీపడి వేశారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దేశంలో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్నారు. సిపిఐ మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సాంబలక్ష్మి, న్యాయ నిర్ణేతలు నూకల గీతారెడ్డి మమతా, పెరుగు కుమార్ రేశపల్లి నవీన్, వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్, ఎండి మహమూద్ తోట రాజకుమారి చిదిరాల జ్ఞానేశ్వర్ స్పాన్సర్స్ పద్మం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు : మంత్రి డి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబు భోగి ,మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని గుర్తు చేశారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -ములుగు

జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్క తికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు.ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

ప్రజలకు బోగీ, సంక్రాంతి శుభాకాంక్షలు : మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య మండల ప్రజలకు. భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు.

ఇండ్లస్థలాలతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ మహదేవపూర్

జర్నలిస్టులకు ఇండ్లస్థలాలతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలి అని జాతీయ బిసి సంఘం భూపాల ల్లి జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య కోరారు. మహాదేవ్‌పూర్ మండల ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నూతన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని జర్నలిస్టులో తెలంగాణ ఉద్యమం ఎంతో కష్టపడ్డారు తెలంగాణ రావడానికి చాలా కృషి చేశారన్నారు. ప్రభుత్వం నుండి ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కృషి ఉందన్నారు, కానీ ఇప్పటివరకు జర్నలిస్టులను ఎవరు ఆదుకోలేదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయాలని కోరారు. ప్రతి ఒక్క జర్నలిస్టుకు ప్రమాద బీమా, హెల్త్ కార్డు రూ.10 లక్షల ప్రకటించాలన్నారు. కరోనా టైం లో చనిపోయిన జర్నలిస్టులకు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

బ్రాహ్మణ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా త్రిరుణాహరి కృష్ణమాచార్యులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లాలో పి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ శర్మ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికలను నిర్వహించారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అర్చకులు శ్రీ తిరుణాహరి కృష్ణమాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య కుటుంబ సభ్యులకు కృష్ణమాచార్యులు క్రుతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ శాసనసభ సభ్యులు డాక్టర్ రాంచంద్రు నాయక్ , తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ మిత్రులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్లో పూర్వ విద్యార్థులు 2009 -10 బ్యాచ్ 15 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా అపూర్వ సమ్మేళనం కార్యక్రం చేపట్టారు. విద్యను అందించి మృతి చెందిన నోముల నాగేశ్వరరావు మాసిరెడ్డి సూరయ్య, బైరు సోమనాథ్ ,వేననగండ్ల మురళీమోహన్, సట్ల సురేష్‌కు నివాళులర్పించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. హైస్కూల్ వ్యవస్థాపకులు కన్న చిన్న సాంబయ్య, విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2009 - 10 ఎస్ ఎస్ ఎస్సి బ్యాచ్ సహాయ సహకా రాలు అందించాలని అభిలాషించారు. ఉపాధ్యాయులు వేముల శ్రీని వాస్, పప్పుల వెంకన్న, నేలకొండ భాస్కరాచారి ,గుండ్లపల్లి రవీందర్, వెనగండ్ల చంద్రమోహన్, నరేష్, రవి విద్యార్థులు గంజి సందీప్ రెడ్డి, దుంపల సందీప్, గుండ్లపల్లి శ్రీనివాస్, పడాల సురేష్, అమరేందర్ ,శ్రీశైలం ,రవి, కొమ్ము శేషి కుమార్, శ్రీకాంత్, అడ్డూరి రాజు ,గుండ్ల హరీష్ ,భరత్, చింతల రాజు , శ్రీ లక్ష్మి, రమ్య, రాధిక, అనూష, మౌనిక, శ్రావణి, సౌమ్య పలువురు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కేసముద్రంలో చైతన్ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేస్తూ ఊరు చాటింపు చేసి ఫిబ్రవరి 7వ తారీకు తప్పనిసరిగా అన్ని గ్రామాలలో ఉన్న మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు మేధావులు ఉద్యోగస్తులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ పిలుపునిచ్చారు. ఈనెల 17వ తారీకు మహబూబాద్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ సన్నాహక సమావేశానికి వస్తున్నార న్నారు. ఎస్సీ వర్గీకరణకు లక్ష డప్పుల వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి వలందాస్ శ్రీనాథ్ మండల సీనియర్ నాయకులు డీలర్ కొమ్ము వీరస్వామి మాదిగ అంబేద్కర్ యువ సంఘం మండల అధ్యక్షులు వల్ల రవి మాదిగ టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వల్లందాస్ మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు పందుల శ్రీను మాదిగ మామిళ్ల ప్రేమ్ పెండల రవికుమార్ వల్లందాస్ నవీన్ గ్రామ డప్పు కళాకారులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు రామ్ చెందర్ మాదిగ బస్సు ప్రయాణం చేస్తుండగా ప్రమాదవ శాత్తు కాలుకు గాయమైంది. ఆదివారం ఆయనను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.5000 ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంతడుపుల సురేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, ఎంవైఎస్ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ, మండలం గౌరవ అధ్యక్షులు అక్కల రాజయ్య మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ పాల్గొన్నారు.